

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 386 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | శనివారం 5 ఏప్రిల్ 2025 | వెల : 4/-

## విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామి

- ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది
- విద్యాశాఖపై సమీక్ష.. సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు
- ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమంటూ స్పష్టం
- క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలి
- అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలి
- విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలి



హైదరాబాద్

రాష్ట్రంలో మెరుగైన విద్యా వ్యవస్థ రూపకల్పనకు సమగ్ర విధాన పత్రం రూపొందించాలని సీఎం రేవంత్‌రెడ్డి విద్యా కమిషన్‌ను ఆదేశించారు. శుక్రవారం ఆయన విద్యా శాఖపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్తమ విద్యా వ్యవస్థ ఏర్పాటుకు ఎంత వ్యయమైనా వెనుకాడమంటూ స్పష్టం చేశారు. క్షేత్ర స్థాయి పరిస్థితులకు అద్దం పట్టేలా విధానపత్రం ఉండాలని, అదే సమయంలో అది ఆచరణకు దూరంగా ఉండకుండా చూసుకోవాలని సీఎం సూచించారు. విద్యా రంగానికి తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత, ఉపాధ్యాయుల నియామకం, అమ్మ ఆదర్శ కమిటీలు, పుస్తకాలు, యూనిఫాంల పంపిణీతో పాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లు, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీల నిర్మాణాన్ని ముఖ్యమంత్రి వివరించారు. ప్రాథమిక దశలో అందే విద్యతోనే పునాది బలపడుతుందని.. ప్రాథమిక విద్యను - మిగతా3లో

### తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో

## ఆ నలుగురు

- ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కె.అన్నామలై కీలక వ్యాఖ్యలు చేయడంతో ఆయన స్థానంలో ఎవరికి పార్టీ అధ్యక్షుడి పగ్గాలు అప్పగించనున్నారనే ఊహాగానాలు



- ఈనెల 8-10 తేదీల మధ్య కొత్త నేతను పార్టీ అధిష్టానం ఎన్నుకునే అవకాశం



### కాంగ్రెస్‌లో

## హీట్

హైదరాబాద్

తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రి వర్గ విస్తరణ హీట్ కనిపిస్తోంది. హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది. ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు. ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు. మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు. అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు. తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు.రెడ్డి సామాజికవర్గం అయినందున అవకాశం ఇవ్వలేకపోతే.. ఏ సామాజికవర్గానికి అవకాశం ఇస్తారో చెబితే ఆ సామాజికవర్గం నేతను తన నియోజకవర్గం ఇబ్రహీపట్నం ను?ంచి నిలబెట్టి గెలిపిస్తానని ప్రకటించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోకి వచ్చే రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ కు వచ్చిన సీట్లలో ఇబ్రహీంపట్నం ఒకటి. - మిగతా3లో

- హైకమాండ్ నుంచి పేర్లు రాకపోవడంతో ఎప్పటికప్పుడు వాయిదా పడుతూ వస్తోంది.
- ఉగాది రోజు అనుకున్నారు. కానీ జరగలేదు.
- ఆ రోజు సీఎం రేవంత్.. గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు.
- గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ జరుగుతుందని అనుకున్నారు
- మూడో తేదీ వచ్చినా కాంగ్రెస్ లో ఎలాంటి సందడి కనిపించడం లేదు
- అయితే ఆశావహులు మాత్రం తమ ప్రయత్నాలు తాము చేస్తున్నారు
- తాజాగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తనకు మంత్రి పదవి ఇవ్వకపోతే రాజీనామా చేస్తానని ప్రకటించారు

### టీజీపీఎస్సీ... గ్రూప్ 1 నియామకాలకు

## లైన్ క్లియర్

- తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు తొలగిన అడ్డంకి
- జీఓ 29 చెల్లుబాటుపై దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు
- జీఓ 29 చెల్లుబాటును సవాల్ చేస్తూ అత్యున్నత న్యాయస్థానానికి గ్రూప్ 1 అభ్యర్థులు
- తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసిన వైనం

ఢిల్లీ

తెలంగాణలో గ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. జీవో 29పై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. ఇప్పటికే జనరల్ ర్యాంకింగ్ జాబితా టీజీపీఎస్సీ విడుదల చేసింది. త్వరలో టీజీపీఎస్సీ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయనుంది. కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీవో 55కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ ప్రభుత్వం జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం పిటిషన్‌ను కొట్టివేసింది. దీంతో గ్రూప్-1 - మిగతా3లో





### డీఎంకే సర్కార్‌కు


## ఎదురుదెబ్బ

- నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరణ
- నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది.
- దక్షిణ రాష్ట్రం మరోసారి అవమానానికి గురైంది
- "కేంద్రం తమిళనాడు అభ్యర్థనను తిరస్కరించవచ్చు
- కానీ, మన పోరాటం మాత్రం ఆగదు
- న్యాయ నిపుణులపై చర్చించి ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అంశం పరిశీలిస్తాం

### నిరుద్యోగులకు

## అండగా ఉంటాం

- వారికి ఉద్యోగాలు కల్పిస్తేనే
- తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం
- స్వయం ఉపాధి పథకాలకు 9 వేల కోట్లు కేటాయించాం
- వైటిపిఎస్ నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్

నిరుద్యోగ యువతీ యువకుల ఆశల నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అన్నారు. హైదరాబాద్ సైబర్ గార్డెన్ లో శు క్రవారం నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ భూ నిర్వాసితుల కోటాలో ఉద్యోగాలు పొందిన జూనియర్ అసిస్టెంట్, జూనియర్ ప్లాంట్ అటెండెన్స్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్, హౌస్ కీపర్స్ తో పాటు టీజీపీఎస్సీ ద్వారా ఆర్థిక శాఖలో నూతనంగా నియామకమైన డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్స్ కు నియామక పత్రాలను - మిగతా3లో

# తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో ఆ నలుగురు



**చెన్నై:** తమిళనాడు బీజేపీ అధ్యక్షుడి రేసులో తాను లేనంటూ ప్రస్తుతం ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుగా ఉన్న కె.అన్నామలై కీలక వ్యాఖ్యలు చేయడంతో ఆయన స్థానంలో ఎవరికి పార్టీ అధ్యక్షుడి పగ్గాలు అప్పగించనున్నారనే ఊహాగానాలు మొదలయ్యాయి. ఈనెల 8-10 తేదీల మధ్య కొత్త నేతను పార్టీ అధిష్టానం ఎన్నుకునే అవకాశం ఉందని తెలుస్తోంది. సామాజిక వర్గం, పార్టీ పట్ల విధేయత వంటివి సహజంగానే పరిగణనలోకి తీసుకుంటారు. ఈ క్రమంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడి రేసులో నాలుగు పేర్లు ప్రమఖంగా వినిపిస్తున్నాయి. వీరిలో తమిళిసై సౌందరరాజన్, నైనార్ నాగేంద్రన్, ఎల్.మురుగన్, వనతి శ్రీనివాసన్ ఉన్నారు.

**1.తమిళిసై సౌందరరాజన్**

తమిళనాడు బీజేపీ సీనియర్ నేతగా, పార్టీ విధేయురాలిగా తమిళిసై సౌందర్‌రాజన్‌కు పేరుంది. గతంలో తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా, ఇటీవల వరకూ తమిళనాడు గవర్నర్‌గా ఆమె పనిచేశారు. 2024లో తిరిగి ఎన్నికల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. సౌత్ చెన్నై లోక్‌సభ సీటు నుంచి పోటీ చేసి డీఎంకే అభ్యర్థి తమిళాచి తంగపాండియన్ చేతిలో ఓడిపోయారు. రాజకీయాల్లో అనుభవం ఉన్నప్పటికీ గతంలో ఆమె రాష్ట్ర బీజేపీ అధక్షురాలిగా ఉన్నప్పుడు పార్టీకి పెద్దగా లాభించినది లేదనే చెప్పాలి. అయితే విధేయత, అందరికి తెలిసిన వ్యక్తినే పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపిక చేయదలచుకుంటే ఆమె ఈ పదవికి గట్టి పోటీదారుగానే చెప్పాలి.

**2.నైనార్ నాగేంద్రన్**

సీజన్డ్ పొలిటీషన్‌గా ఈయనకు పేరుంది. అటు అన్నాడీఎంకేతోనూ, ఇటు బీజేపీతోనూ ఆయనకు సాన్నిహిత్యం ఉంది. అడ్మినిస్ట్రేషన్ అనుభవం ఉంది. అన్నాడీఎంకే ప్రభుత్వంలో (2001-2006) మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2017లో ఆయన బీజేపీలో చేరారు. విద్యుత్, పరిశ్రమలు, రవాణా వంటి కీలక పదవుల్లో పనిచేశారు. తిరునల్వేలి నుంచి పలుమార్లు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. గెలిచిన సందర్భాలతో పాటు ఓడిన సందర్భాలు కూడా ఉన్నాయి. మార్వార్ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు దక్షిణ తమిళనాడుతోనూ, మర్వార్ వర్గీయుల్లోనూ పలుకుబడి ఉంది. ఈ క్రమంలో ఆయనను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నుకునే అవకాశం ఉండొచ్చు. అయితే 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓడిపోవడం ఆయనకు ప్రతికూలం కావచ్చు.

**3.ఎల్.మురుగన్**

రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడుగా ఉన్న ఎల్.మురుగన్ ప్రస్తుతం కేంద్ర సహాయ మంత్రిగా ఉన్నారు. ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు అప్పగిస్తే దళిత ఓటర్లను పార్టీ వైపు ఆకర్షించే అవకాశం మెండుగా ఉంటుంది. న్యాయవాది కావడం, ఆర్ఎస్ఎస్‌తో ఉన్న అనుబంధం ఆయనకు కలిసొచ్చే అంశాలు. బీజేపీ చీఫ్‌గా ఆయన 2020 నుంచి 2021 వరకూ పనిచేశారు. పార్టీని విస్తరించే ప్రయత్నాలు గట్టిగానే చేశారు. అయినప్పటికీ 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ధరపురం, 2024 లోక్‌సభ ఎన్నికల్లో నీలగిరి నియోజకవర్గం నుంచి ఓటమి చవిచూశారు. అయితే హిందుత్వవాదిగా, దళిత ప్రతినిధిగా చూసినప్పుడు ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడిగా పగ్గాలు అప్పగించే అవకాశాలు మెరుగ్గానే ఉన్నాయి.

**4.వనతి శ్రీనివాసన్**

ప్రస్తుతం కోయంబత్తూరు సౌత్ ఎమ్మెల్యేగా వనతి శ్రీనివాసన్ ఉన్నారు. తమిళనాడు బీజేపీ మహిళా నేతల్లో ప్రముఖులుగా ఆమెకు పేరుంది. పార్టీ మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలిగా పార్టీకి సేవలందించారు. 2021లో ప్రముఖ నటుడు కమల్‌హాసన్‌పై గెలవడం ఆమెకు రాజకీయంగానూ మంచి గుర్తింపు తెచ్చింది. ఓబీసీ కావడం, సంస్థాగత అనుభవం కలిసొచ్చే అంశాలు.

# ఈ రూల్స్ తెలుసా.. వీరు టోల్ ఫీజు కట్టనక్కర్లేదు




భారతదేశంలో ప్రతి రాష్ట్రంలోనూ అనేక టోల్ ప్లాజాలు ఉన్నాయి. ప్రస్తుత లెక్కల ప్రచారం దేశ వ్యాప్తంగా సుమారు 1063 టోల్ ప్లాజాలు ఉన్నాయి. వీటి సంఖ్య కూడా నానాటికి పెరుగుతోంది. గత 5 సంవత్సరాల్లో 400 లకు పైగా కొత్త టోల్ ప్లాజాలు ఏర్పాటయ్యాయి. త్రీ వీలర్ నుంచి భారీ వాహనాల వరకు రోడ్డుపై నడపాలంటే టోల్‌గేట్ వద్ద ట్యాక్స్ కట్టాల్సి ఉంటుంది. ప్రతి ఒక్కరూ టోల్ చెల్లిస్తేనే టోల్ గేట్ దాటేందుకు అనుమతిస్తారు. అయితే, గతంలో మాన్యువల్‌గా టోల్ ఛార్జీలు చెల్లించేవారు. కానీ, ఇప్పుడు అంతా ఆన్‌లైన్ సిస్టమ్ అయ్యింది. ఫాస్టాగ్ అందుబాటులోకి వచ్చింది. ఈ ఫాస్టాగ్ సహాయంతో క్షణాల్లో చెల్లింపులు జరిగిపోతున్నాయి. అయితే, ఫాస్టాగ్‌ను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం.. కొన్ని నిబంధనలు కూడా పెట్టింది. అందులో 10 సెకన్ల నియమం చాలా కీలకమైంది. ఈ నియమం ద్వారా ఎలాంటి టోల్ ఫీజు చెల్లించకుండానే టోల్ గేట్ దాటే అవకాశం ఉంటుంది. మరి ఈ నియమం గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం. ప్రతిరోజూ లక్షలాది వాహనాలు టోల్ ప్లాజాల గుండా వెళుతుంటాయి. వీటి కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అనేక నియమనిబంధనలు రూపొందించి. ఈ నియమాల్లో ఒకటి 10 సెకన్ల రూల్. దీని ప్రకారం.. టోల్ ప్లాజా వద్ద ఒక వాహనం నిర్ణీత సమయం కంటే ఎక్కువ సేపు నిలిచి ఉన్నట్లయితే.. అలాంటి వాహనానికి టోల్ ఛార్జ్ వర్తించదు. వారు టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు. రద్దీ సమయాల్లోనూ ఈ నియమం వర్తిస్తుందని ఎన్‌హెచ్‌ఏఐ స్పష్టం చేసింది. ఈ రూల్‌ని ఎన్‌హెచ్‌ఏఐ 2021లో తీసుకువచ్చింది.

**వీరు కూడా టోల్ చెల్లించాల్సిన అవసరం లేదు..**

టోల్ ట్యాక్స్ పేమెంట్ విషయంలో మరో రూల్ కూడా ఉంది. అది కూడా సామాన్యులకు ఉపయుక్తంగా ఉంటుంది. ఎన్‌హెచ్‌ఏఐ నిబంధనల ప్రకారం.. టోల్ ప్లాజాకు 20 కిలోమీటర్ల దూరంలోని వాహనాలకు ఈ ఫీజు నుంచి మినహాయింపు ఉంటుంది. స్థానిక ప్రజలు తమ వాహనాలపై నిరంతరం వెళ్లాల్సి ఉంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈ నిబంధనను రూపొందించారు. అయితే, కమర్షియల్ వాహనాలకు మాత్రం ఈ అవకాశం లేదు. స్థానికులై ఉండి.. టోల్ ట్యాక్స్ మినహాయింపు కావాలంటే.. లోకల్ రెసిడెంట్ పాస్ గానీ, నెలవారీ పాస్ గానీ తీసుకోవాలి. అలాగే లోకల్ ప్రూఫ్ ఉండాలి. లేదంటే రెట్టింపు ఫైన్ కట్టాల్సి వస్తుంది.

# వక్ఫ్ బిల్లు ఆమోదంపై భారీ ఎత్తున నిరసనలు



**న్యూఢిల్లీ:** పార్లమెంట్ లో వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదం ముద్ర పడిన కొన్ని గంటల వ్యవధిలోనే పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. పార్లమెంట్ లో ఆమోదం పొందిన వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తూ పశ్చిమ బెంగాల్, తమిళనాడులో నిరసన గళం వినిపిస్తూ నిరసనకు దిగాయి ముస్లిం సంఘాలు. .'వక్ఫ్ సవరణ బిల్లును మేము వ్యతిరేకిస్తున్నాం' అంటూ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోల్ కతా, తమినాడులోని చెన్నై, గుజరాత్ లోని అహ్మదాబాద్ లో భారీ ఎత్తున ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళలన్నీ జాయింట్ ఫారమ్ ఆఫ్ వక్ఫ్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలోని జరిగినట్లు జాతీయ న్యూస్ ఏజెన్సీ ఏఎన్ఐ తెలిపింది.

**అహ్మదాబాద్‌లో తీవ్రరూపం**

వక్ఫ్ బిల్లుపై నిరసన కార్యక్రమం అహ్మదాబాద్ లో తీవ్రరూపం దాల్చింది. రోడ్లపై కూర్చొని పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. అయితే పోలీసులు వారిని బలవంతంగా తొలగించే ప్రయత్నం చేసే క్రమంలో అక్కడ మరింత ఉద్రిక్తత నెలకొంది.

**తమినాడు వ్యాప్తంగా విజయ్ తమిళగ వెట్రి కజగం నిరసన**

చెన్నైలో కూడా ఇలాంటి దృశ్యాలు కనిపించాయి, అక్కడ ఇటీవలే పార్టీ స్థాపించిన నటుడు విజయ్ 'తమిళగ వెట్రి కజగం' రాష్ట్రవ్యాప్త నిరసనను ప్రకటించింది. చెన్నై కోయంబత్తూర్, తిరుచిరాపల్లి వంటి ప్రధాన నగరాల్లో టీవీకే కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్నారు. చేతిలో ప్లకార్డులతో తమ నిరసన తెలిపారు. ముస్లింల హక్కులను హరించవద్దు అంటూ నిరసన వ్యక్తమైంది. కాగా, రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ, తీవ్రస్థాయి వాదోపవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు%-%2025పై పార్లమెంటు ఆమోద ముద్ర పడింది. విపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్యే లోక్‌సభ బుధవారం ఈ బిల్లును ఆమోదించడం తెలిసిందే. అది గురువారం రాజ్యసభ ఆమోదం కూడా పొందింది. 13 గంటలకు పైగా జరిగిన చర్చ అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట దాటాక ఓటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా జరిగింది. దాదాపుగా ప్రతి సవరణపైనా ఓటింగ్‌కు విపక్షాలు పట్టుబట్టాయి. వాటి సవరణలన్నీ వీగిపోయాయి. చివరికి బిల్లు ఆమోదం పొందింది. దానికి అనుకూలంగా 128, వ్యతిరేకంగా 95 ఓట్లు పడ్డాయి. వక్ఫ్ బిల్లును కేంద్రం ఇక రాష్ట్రపతి ఆమోదానికి పంపనుంది. రాష్ట్రపతి సంతకం అనంతరం అది చట్టంగా రూపుదాల్చుతుంది. వక్ఫ్ బిల్లును లోక్‌సభ 288%-%232 ఓట్లతో ఆమోదించడం తెలిసిందే

## బాలీవుడ్ హీరో మనోజ్ కుమార్ మృతి

**ముంబై :** బాలీవుడ్‌లో విషాదం చోటు చేసుకుంది. సీనియర్ నటుడు, దర్శకుడు మనోజ్ కుమార్ ఈ ఉదయం కన్నుమూశారు. 87 ఏళ్ల మనోజ్ కుమార్ కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. మనోజ్ కుమార్ మరణంపై బాలీవుడ్ తీవ్ర విచారం వ్యక్తంచేస్తోంది. ప్రముఖ నటుడి మరణం అభిమానులు, ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.మనోజ్ కుమార్ చాలా రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. శుక్రవారం ఉదయం ఆయన తుది శ్వాస విడిచారు. మనోజ్ కుమార్ తన దేశభక్తి చిత్రాలకు ప్రసిద్ధి చెందారు. ఆయన బాలీవుడ్‌లో 'భరత్ కుమార్'గా పిలుస్తారు.మనోజ్ కుమార్ మరణంపై చిత్రనిర్మాత అశోక్ పండిట్ మాట్లాడుతూ, "... దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, మా ప్రేరణ, భారత చలనచిత్ర పరిశ్రమకు 'సింహం' మనోజ్ కుమార్ మనతో లేరు. ఇది పరిశ్రమకు భారీ నష్టం " అని అన్నారు. జూలై 24, 1937న హరికృష్ణ గిరి గోస్వామిగా జన్మించిన మనోజ్ కుమార్ హిందీ చిత్రసీమలోకి ప్రవేశించి చాలా మంచి పేరు తెచ్చుకున్నారు. అతను "షహీద్" (1965), "ఉప్కార్" (1967), "పురబ్ ఔర్ పశ్చిమ్" (1970), "రోటీ కప్డా ఔర్ మకాన్" (1974) వంటి దేశభక్తి ఇతివృత్తాలతో కూడిన చిత్రాల్లో నటించడమే కాకుండా దర్శకత్వం కూడా చేశారు. ఈ సినిమాల కారణంగా ఆయనను 'భరత్ కుమార్' అని కూడా పిలిచేవారు.దేశభక్తి చిత్రాలే కాకుండా, "హరియాలీ ఔర్ రాస్తా", "వో కౌన్ థీ", "హిమాలయ్ కి గాడ్ మే", "దో బదన్", "పత్తర్ కే సనమ్", "నీల్ కమల్" "క్రాంతి" వంటి ఇతర ముఖ్యమైన చిత్రాల్లో నటించాడు, దర్శకత్వం వహించాడు. 1995లో 'మైదాన్-ఎ-జంగ్' చిత్రం ఆయన నటించిన చివరి సినిమా. అవార్డులు, గౌరవాలు మనోజ్ కుమార్ భారతీయ సినిమాకు చేసిన కృషికి గాను 1992లో పద్మశ్రీ, 2015లో దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు అందుకున్నారు.

## డీఎంకే సర్కార్‌కు ఎదురుదెబ్బ



**న్యూఢిల్లీ/చెన్నై :** వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే నీట్ పరీక్ష విషయంలో డీఎంకే ప్రభుత్వానికి ఎదురు దెబ్బ తగిలింది. నీట్ పరీక్ష నుంచి తమ రాష్ట్రాన్ని మినహాయించాలని తమిళనాడు చేసిన అభ్యర్థనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము తిరస్కరించారు. ఈ విషయాన్ని శుక్రవారం ఆ రాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ప్రకటించారు. తమ ప్రభుత్వం అన్ని వివరణలు ఇచ్చినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నీట్‌ను ఉప సంహరించుకోలేదన్న ఆయన.. ఈ వ్యవహారంలో తమిళనాడు చేస్తున్న పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ క్రమంలో భవిష్యత్ కార్యాచరణ నిర్ణయించేందుకు ఈ నెల 9వ తేదీన పార్టీలకతీతంగా ఎమ్మెల్యేందరితోనూ ప్రత్యేక సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు. నీట్‌కు వ్యతిరేకంగా తమిళనాడు ఎప్పటి నుంచో పోరాటం చేస్తోంది. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ, పరీక్షను క్లియర్ చేయలేని స్థితిలో పలువురు అభ్యర్థులు బలవన్మరణానికి పాల్పడడంతో ఇదొక తీవ్ర అంశంగా మారిందక్కడ. కోచింగ్‌లకు వెళ్లే స్తోమత లేని విద్యార్థుల పాలిట ఇదొక శాపంగా మారిందనే అభిప్రాయం అక్కడ వ్యక్తమైంది. సామాజిక న్యాయం దక్కాలంటే నీట్ వద్దనే నినాదంతో పోరాడుతూ వస్తోంది. అందుకే నీట్ బదులు 12వ తరగతి మార్కుల ఆధారంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశానికి తమిళనాడును అనుమతించాలని తమిళనాడు ప్రభుత్వం ఒక బిల్లును రూపొందించింది. అయితే.. 2021-22 నుంచే అది పెండింగ్‌లో ఉంటూ వస్తోంది. ఈ క్రమంలో.. కిందటి ఏడాది జూన్‌లో తమిళనాడు ప్రభుత్వం ఏకగ్రీవంగా నీట్‌ను రద్దు చేయాలంటూ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది కూడా. అయినప్పటికి కేంద్రం నుంచి సానుకూల స్పందన రాలేదు. తాజా ఎదురు దెబ్బపై స్టాలిన్ అసెంబ్లీలో మాట్లాడుతూ.. దక్షిణ రాష్ట్రం మరోసారి అవమానానికి గురైందని అన్నారు. "కేంద్రం తమిళనాడు అభ్యర్థనను తిరస్కరించవచ్చు. కానీ, మన పోరాటం మాత్రం ఆగదు. న్యాయ నిపుణులపై చర్చించి ఈ నిర్ణయాన్ని సవాల్ చేసే అంశం పరిశీలిస్తాం అని స్టాలిన్ ప్రకటించారు. మరోవైపు తమిళనాడుతో పాటు పశ్చిమ బెంగాల్ కూడా నీట్‌కు వ్యతిరేకంగా ఓ తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. ఇంకోవైపు.. కాంగ్రెస్, ఆర్జేడీ లాంటి పార్టీలు కూడా నీట్‌ను మొదటి నుంచే వ్యతిరేకిస్తూ వస్తున్నాయి.

## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు కాంగ్రెస్ పార్టీ



**న్యూఢిల్లీ:** బీజేపీ సర్కారు తెచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీంకోర్టులో సవాల్ చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ తెలిపింది. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆ బిల్లు పాసైన విషయం తెలిసిందే. ఆ బిల్లును కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. అయితే ఆ బిల్లుకు వ్యతిరేకంగా కోర్టుకు వెళ్లనున్నట్లు ఇవాళ కాంగ్రెస్ పార్టీ నేత జయరాం రమేశ్ తెలిపారు. ఆయన తన ఎక్స్ అకౌంట్‌లో ట్వీట్ చేశారు. 2019లో ప్రభుత్వం తెచ్చిన సీఏఏను సుప్రీంలో సవాల్ చేశామని, 2005 ఆర్టీఐ చట్టం సవరణను ప్రశ్నిస్తూ సుప్రీంలో సవాల్ చేశామన్నారు. ఎన్నికల నిర్వహణ అంశంపై తెచ్చిన సవరణలను ప్రశ్నిస్తూ కూడా సుప్రీంకోర్టులో కాంగ్రెస్ పార్టీ కేసు ఫైట్ చేస్తోందన్నారు. 1991 నాటి ప్రార్థనా స్థలాల చట్టం అమలను నిలదీస్తూ కూడా సుప్రీంలో కేసు వేశామన్నారు. ఇప్పుడు వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ బద్ధతను ప్రశ్నిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీనిపై సుప్రీంకోర్టులో పోరాటం చేయనున్నట్లు వెల్లడించారు.


## వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అసదుద్దీన్ ఒవైసీ

**ఢిల్లీ:** వక్ఫ్ బిల్లుపై అసదుద్దీన్ ఒవైసీ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వక్ఫ్ సవరణ బిల్లును సుప్రీం కోర్టులో ఆయన సవాల్ చేశారు. వక్ఫ్ బిల్లు చట్ట విరుద్ధమని.. వక్ఫ్ ఆస్తులు లాక్కునే కుట్ర జరుగుతోందంటూ అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. ఈ వివాదాస్పద బిల్లు ఆమోదం పొందడాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీ మహ్మద్ జావేద్, ఏఐఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. కాగా, రెండు రోజుల పాటు జరిగిన సుదీర్ఘ చర్చ, తీవ్రస్థాయి వాదోపవాదాల అనంతరం వక్ఫ్ (సవరణ) బిల్లు%-%2025పై పార్లమెంటు ఆమోదముద్ర పడింది. విపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్యే లోక్‌సభ బుధవారం ఈ బిల్లును ఆమోదించడం తెలిసిందే. అది గురువారం రాజ్యసభ ఆమోదం కూడా పొందింది. 13 గంటలకు పైగా జరిగిన చర్చ అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట దాటాక ఓటింగ్ ప్రక్రియ సుదీర్ఘంగా జరిగింది.

# నిరుద్యోగులకు అండగా ఉంటాం

-మొదటిపేజీ తరువాయి

ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అందజేశారు. "ప్రజా ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ, యువకుల కోసం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే మా అందరికీ ఉద్యోగాలు వస్తాయి. వచ్చినటువంటి ఉద్యోగాల ద్వారా మా కుటుంబాల ఆర్థికంగా నిలబడటమే కాదు, ఆత్మగౌరవంతో బతకడానికి ఒక ఉపాధి దొరుకుతుందని దశాబ్దాల పాటు పోరాటం చేసిన నిరుద్యోగ యువతీ యువకులందరికీ ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని, వాళ్ళందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించే కార్యక్రమంలో ముందుంటుందని స్పష్టంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పమని చెప్పిన సందేశాన్ని" మీ అందరికీ ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రాష్ట్ర ఆవిర్భావం కోసం ఆశించి పోరాడిన యువతకు ఉద్యోగాలు కల్పించడం వల్లనే తెచ్చుకున్న రాష్ట్రానికి అర్థం, పరమార్థం ఉంటుందన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 59 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ నియామక పత్రాలు అందించి ప్రజలకు సేవ చేసే అవకాశం ఇందిరమ్మ ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉద్యోగ అవకాశాలు పొందలేని నిరుద్యోగ యువతీ యువకుల కోసం 9 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి పథకాలు అందించడానికి రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించామన్నారు. నా రాజకీయ జీవితంలో, తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇప్పటి వరకు ఒకే సంవత్సరం స్వయం ఉపాధి పథకాల కోసం 9 వేల కోట్ల రూపాయలు కేటాయించడం చరిత్రలో లేదన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా ప్రకటన చేయడం, వదిలేయడం లాంటి పని చేయకుండా రాజీవ్ యువ వికాస పథకం ప్రకటనకు ముందే దరఖాస్తుల ప్రక్రియ, లబ్ధిదారుల ఎంపిక, సాంక్షన్, గ్రౌండింగ్ చేసేంత వరకు క్యాలెండర్ ఫిక్స్ చేసి ముందుగానే ప్రకటించమన్నారు. లక్షల మంది యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించడానికి హైదరాబాద్ నగరంలో ఐటీ సెక్టర్, నాలెడ్జ్ వ్యవస్థలను ప్రజా



ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. నాడు కొండలు గుట్టలు ఖాళీ ప్రదేశాలుగా ఉన్న హైటెక్ సిటీ ప్రాంతంలో ఐటి సెక్టార్ నెలకొల్పడానికి ఆనాటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వేసిన పునాదులు, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు కూడా ఐటి సెక్టార్ ను అభివృద్ధి చేయడంతో ఈరోజు హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మారడం వల్ల ప్రపంచంలో పేరు ప్రఖ్యాతులు ఉన్న సంస్థలు ఇక్కడికి వచ్చి కంపెనీలు పెట్టడం వల్ల లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు.

హైదరాబాద్ నగరాన్ని విస్తరించడానికి ప్రజా ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ నిర్మాణం అందులో స్కిల్ యూనివర్సిటీ స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడంతో పాటు హైదరాబాద్ నగర అభివృద్ధికి మౌలిక వసతులు కల్పన కు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.

ప్రపంచంలో పేరు ప్రఖ్యాతి పొందిన సంస్థలను తీసుకొచ్చి హైదరాబాద్ నగరాన్ని విస్తరించడంతో పాటు లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లి లక్ష 84 వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఎంవోయూ చేసుకున్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఔటర్ రింగ్ రోడ్– రీజినల్ రింగ్ రోడ్ మధ్యన చేయాల్సిన అభివృద్ధి పట్ల ప్రణాళిక బద్ధంగా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నదని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రగతి నిరోధకులు చేస్తున్న కుట్రల పట్ల అప్రమత్తంగా ఉంటూ నిరుద్యోగ యువతీ యువకులు అభివృద్ధి వైపు ముందుకు వెళ్లాలని సూచించారు. అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశం, ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రణాళికలు తయారు చేసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో యావత్తు మంత్రిమండలి ముందుకెళు న్నదని వివరించారుయాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన గత

పాలకులు చాలా సంవత్సరాలుగా ఇవ్వకపోవడంతో చాలా మందికి వారి వయసు కూడా దాటిపోయి ఉద్యోగ ఆరాధన కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వదిలేసిన యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ప్రొడక్షన్ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ కు ప్రజాభిప్రాయ సేకరణ చేయించి, అనుమతులు తీసుకొచ్చి పనులు మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ పనులు పూర్తి చేయడానికి అధికారులకు క్యాలండర్ ఫిక్స్ చేసి వారం, 15 రోజులు, నెల వారీగా సమీక్షలు చేసి పనులు పూర్తి చేయించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్లాంటును ప్రారంభించామన్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా (భట్టి విక్రమార్క) నేను సమిష్టిగా ఆలోచన చేసి భూములు ఇండ్లు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకొని మాట ఇచ్చామన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అర్హత కలిగిన 112 మందికి యాదాద్రి పవర్ ప్లాంట్ లో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసి 35 సంవత్సరాల పాటు ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మా ప్రభుత్వం కల్పించిందన్నారు.

## టీజీపీఎస్సీ... గ్రూప్ 1 నియామకాలకు లైన్ క్లియర్

-మొదటిపేజీ తరువాయి

నియామకాలకు లైన్ క్లియర్ అయ్యింది కాగా, దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి 2022లో జారీ చేసిన జీఓ 55 కు సవరణ తీసుకొస్తూ ఫిబ్రవరి 28న తెలంగాణ సర్కార్ జీఓ 29ను జారీ చేసింది. దీనిని రద్దు చేయాలని కోరుతూ గ్రూప్ 1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా పిటిషన్ కొట్టివేతతో గ్రూప్ 1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. ఇక ఇప్పటికే టీజీపీఎస్సీ గ్రూప్ 1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. త్వరలో 1:2 నిష్పత్తిలో సర్టిఫికేట్ల వెరిఫికేషన్ ఉండనుంది.

## విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామి

-మొదటిపేజీ తరువాయి

బలోపేతం చేస్తే ఉన్నత చదువుల్లో విద్యార్థులు మరింత మెరుగ్గా రాణించగలరని సీఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. అంగన్‌వాడీలు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో తీసుకురావల్సిన మార్పులపై సమాజంలోని వివిధ సంఘాలు, ప్రముఖులతో చర్చించి మెరుగైన విధాన పత్రం రూపొందించాలని సీఎం సూచించారు. వనరులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యా వ్యవస్థలో తెలంగాణ అగ్రగామిగా ఉండేందుకు దోహదపడేలా సూచనలు, సలహాలు ఉండాలని సీఎం సూచించారు. వివిధ రాష్ట్రాల్లోని పర్యటనలు, ఆయా రాష్ట్రాలు, ఇతర దేశాల్లో ప్రాథమిక విద్యలో అనుసరిస్తున్న విధానాలను విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. 1960 దశకం నుంచి ప్రస్తుతం వరకు విద్యా వ్యవస్థలోని తీసుకువచ్చిన పలు సంస్కరణలు క్రమేణా విద్యార్థుల సృజనాత్మక శక్తి, ఆలోచనాధోరణిని ఎలా హరించి వేశాయో ఫౌండేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ వివరించారు. విద్యా వ్యవస్థలో మార్పులకు పరీక్షల విధానం, పాఠశాలల్లో తనిఖీలు, జీవన నైపుణ్యాల పెంపునకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన సూచించారు.

## తెలంగాణలో బర్డ్ ఫ్లూ కలకలం



**హైదరాబాద్ :** బర్డ్ ఫ్లూ మళ్లీ భయపెడుతోంది. బుధవారం హైదరాబాద్ నగర శివార్లలోని ఓ ఫౌల్ట్రీ ఫారమ్ లో బర్డ్ ఫ్లూ వైరస్ నిర్ధారణ కావడంతో చుట్టుపక్కల ప్రాంతాల్లో తీవ్ర కలకలం రేగింది. గత నాలుగు రోజుల క్రితం నగర శివారులోని ఓ ఫౌల్ట్రీలో వేల సంఖ్యలో కోళ్లు చనిపోయాయి. అధికారులు చనిపోయిన కోళ్ల నుంచి శాంపిల్స్ సేకరించి ల్యాబ్ కు పంపించారు.ల్యాబ్ నుంచి వచ్చిన టెస్టు ఫలితాల్లో బర్డ్ ఫ్లూ అని నిర్ధారణ కావడంతో పౌల్ట్రీ ఫామ్స్ ను అధికారులు సీజ్ చేశారు. అందులో పనిచేస్తున్న వారందరి శాంపిల్స్ సేకరించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. బర్డ్ ఫ్లూ నిర్ధారణ నేపథ్యంలో కోళ్లతోపాటు కోడి గుడ్లను కూడా ఎవరికీ అమ్మొద్దని ఫౌల్ట్రీ యాజమానులకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు.హైదరాబాద్ నగరంలోని అధిక శాతం చికెన్ దుకాణాలకు కోళ్లు, కోడి గుడ్లు నగర శివార్లలోని, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఫౌల్ట్రీ ఫామ్ ల నుంచి సరఫరా అవుతుంటాయి. ప్రస్తుతం నగర శివార్లలోని ఫౌల్ట్రీ ఫామ్ లో బర్డ్ ఫ్లూ కలకలం రేగడంతోపాటు.. పలు ఫామ్ లలోని కోళ్లు బర్డ్ ఫ్లూ కారణంగానే మరణించినట్లు నిర్ధారణ కావడంతో నగరంలోని చికెన్ ప్రియులు ఆందోళన చెందుతున్నారు.మరోవైపు ప్రస్తుతం బర్డ్ ఫ్లూగా నిర్ధారణ అయిన అబ్దుల్లా పూర్ మెంట్ ఫౌల్ట్రీ ప్రాంతాన్ని అధికారులు రెడ్ జోన్ గా ప్రకటించినట్లు తెలుస్తోంది. అదేవిధంగా నల్గొండ జిల్లా గుండ్రాంపల్లి, దోతిగూడెంలోని మూడు ఫౌల్ట్రీ ఫామ్స్ లో బర్డ్ ఫ్లూ సోకినట్లు అధికారులు గుర్తించారు. ఆయా ఫామ్స్ లో ఉన్న కోళ్లను అధికారులు జాగ్రత్తగా పూడ్చిపెట్టారు. ఆ ప్రాంతంలో ఐదు కిలో మీటర్ల వరకు రెడ్ జోన్ గా ప్రకటించారు.ఇదిలాఉంటే.. బాగా ఉడికించిన చికెన్, కోడిగుడ్లు తినడం వల్ల వ్యాధి సోకే అవకాశాలు ఏమాత్రం లేవని వైద్య నిపుణులు ఇప్పటికే స్పష్టం చేశారు. సాధారణంగా ఈ వైరస్ లు మనుషుల్లోకి ప్రవేశించవు. కానీ, కొన్నిసార్లు జలుబు నుంచి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలు కలిగిస్తాయి. ప్రాణాలు కోల్పోవడమూ సంభవమే. కోళ్లు ఇతర ఫౌల్ట్రీ పక్షుల వ్యర్థాలను ముట్టుకోవడం ద్వారా వ్యాధి మనుషులకు వ్యాపించే అవకాశాలు ఎక్కువ. ఒకవేళ ఈ వ్యాధి వస్తే జలుబు, జ్వరం, దగ్గు, గొంతునొప్పి, ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందితోపాటు కడుపు నొప్పి, వాంతులు, అతిసారం వంటి లక్షణాలు కనిపిస్తాయి. బర్డ్ ఫ్లూ వైరస్ సోకకుండా ఉండాలంటే.. బాగా ఉండికించిన తరువాత మాత్రమే చికెన్, గుడ్లు వంటివి తినాలి. ఉడికించని పక్షి మాంసాన్ని ఇతర ఆహార పదార్థాలకు దూరంగా ఉంచడం మేలు. ఫౌల్ట్రీ రంగంలో పనిచేసేవారు వ్యక్తిగత శుభ్రత కచ్చితంగా పాటించాలి. కోళ్ల ఫారమ్ లలో పనిచేసేటప్పుడు చేతులకు కచ్చితంగా తొడుగులు వేసుకోవటం, తరచూ చేతులు శుభ్రం చేసుకోవటం, ఎన్ 95 మాస్కులు ధరించడం, పీపీఈ కిట్లు, కళ్లజోళ్లు వాడటం ద్వారా వైరస్ బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చు.

## ఎర్రబంగారానికి మంచి రోజులు



**ఖమ్మం :** మిర్చి పంటకు సరియైన మద్దతు ధర లేక రైతులు నష్టాల పాలవుతున్నారు. సాగు సమయంలో చీడపీడలు, ప్రకృతి విపత్తుల నుంచి పంటలను కాపాడుకొని ఆశించిన దిగుబడులు సాధించినప్పటికీ పంట విక్రయించే సమయంలో ధర లేక దివాలు తీస్తున్నారు. అయితే, ఇన్నాళ్లు స్తబ్దతగా ఉన్న మిర్చీ ధరలు క్రమంగా పెరుగుతున్నాయి. ఇంటర్నేషనల్ మార్కెట్ లో కదలికల వల్ల మిర్చి యార్డులో ధరలు కొంతమేర పుంజుకుంటున్నాయి. మిర్చి రకాన్ని బట్టి క్వింటాల్ కు సగటున రూ.300 నుంచి రూ.500 వరకు ధరలు అదనంగా చెల్లించి వ్యాపారులు కొనుగోళ్లు జరుపుతున్నారు. దీంతో రైతులకు కాస్త ఊరట లభించినట్లవుతుంది. తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్ మార్కెట్లతోపాటు ఏపీలోని గుంటూరు నుంచి విదేశాలకు మిర్చి ఎగుమతులు క్రమంగా ఊపందుకుంటున్నాయి. దీంతో మిర్చీకి డిమాండ్ కొనసాగోంది.మిర్చి ధరలు పెరగడానికి పలు కారణాలు ఉన్నాయి. వాటిలో ప్రధానమైంది.. మన రైతులు పండించిన మిర్చి రకాలు చైనా, మలేషియా, థాయిలాండ్, వియాత్నాం, ఇండోనేషియా దేశాలకు ఎగుమతులు క్రమంగా పెరుగుతున్నట్లు వ్యాపారులు చెబుతున్నారు. దీనికితోడు ఇటీవల వరకు ధరలు తక్కువగా ఉండటంతో దేశీయంగా కారంపొడి తయారీ కంపెనీలు మిర్చీ నిల్వలు పెంచుకుంటున్నాయి. దీంతో మిర్చికి డిమాండ్ ఉంటోంది. ఫలితంగా మార్కెట్లకు వచ్చిన సరుకు వచ్చినట్లే అమ్మకాలు జరుగుతున్నాయని, ఈ పరిణామాలు ఇన్నాళ్లు ధరలు లేక ఇబ్బంది పడుతున్న రైతులకు ఊరటనిచ్చే అంశమని వ్యాపారులు చెబుతున్నారు.ప్రస్తుతం తేజా రకం మిర్చి ఖమ్మం మార్కెట్ కు రోజువారీగా 19వేల నుంచి 20వేల క్వింటాళ్ల వరకు వస్తోంది. గత నెల వరకు క్వింటా రూ.11వేల నుంచి 12వేల వరకు పలికి ధరలు.. ప్రస్తుతం రూ.13వేల నుంచి రూ.13500 వరకు పలుకుతోంది. వరంగల్ మార్కెట్ కు రోజువారీగా తేజా రకం మిర్చి 6వేల క్వింటాళ్లకు పైగా వస్తుంది. రూ.13వేల వరకు క్వింటా ధర పలుకుతుంది. అదేవిధంగా వండర్ హాట్ రకం రూ. 14వేల నుంచి రూ.15,500 వరకు ధర పలుకుతుంది.

# కాంగ్రెస్‌లో హీట్

-మొదటిపేజీ తరువాయి

గ్రేటర్ లో ఇంకెక్కడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేరు. ఈ సమీకరణాలతో తనకు అవకాశం వస్తుందని మల్ రెడ్డి అనుకుంటున్నారు. అయితే మొత్తం భర్తీ చేసే సీట్లలో రెడ్డి సామాజికవర్గానికి ఒకటే ఇస్తారని భావిస్తున్నారు. ఇది .. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డికి ఇంకా.. ఒత్తిడి ఉంటే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ఇస్తారని భావిస్తున్నారు. ఇప్పటికి నల్లగొండ నుంచి ఇద్దరు రెడ్డి సామాజికవర్గ మంత్రులు ఉన్నారు. అందులో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సోదరుడు కూడా ఒకరు.ఒకే జిల్లాకు మూడు రెడ్డి సామాజికవర్గ ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇస్తే .. అదీ కూడా సోదరులిద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తమ పరిస్థితి ఏమిటని ఇతర రెడ్డి సామాజికవర్గం ఎమ్మెల్యేలు అంటున్నారు. అందుకే రాజీనామా చేస్తానని మల్ రెడ్డి రంగారెడ్డి అంటున్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిపై 40,127ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో 38 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. . కాంగ్రెస్ మద్దతుతో సీపీఎం అభ్యర్థి ఒక్కసారి గెలిచినప్పటికీ నేరుగా కాంగ్రెస్ నేతలు గెలుపొందలేదు. 1985లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఏజీ కృష్ణ ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత జరిగిన వరుస ఎన్నికల్లో సీపీఎం, తెలుగుదేశం, టీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందారు.అసాధ్యం అనుకున్న చోట భారీ విజాయన్ని సాధించి పెట్టానని అందుకే తనకు మంత్రి దవి ఇవ్వాలని మల్ రెడ్డి కోరుతున్నారు. మల్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత. 2009లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఇబ్రహీంపట్నం నుంచి పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2014లో కాంగ్రెస్ టికెట్‌కోసం ప్రయత్నించినప్పటికీ ఆయనను మహేశ్వరం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిపారు. 2018లో కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నించగా.. టికెట్ రాకపోవటంతో 2018లో ఆయన బీఎస్పీ అభ్యర్థిగా పోటీచేసి ఓటమిపాలయ్యారు. 2023లో విజయం ఆయన సొంతమైంది




### సురేఖ స్థానంలో విజయశాంతి

తెలంగాణలో క్యాబినెట్ విస్తరణలో భాగంగా కీలక మార్పులు చోటు చేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేబినెట్ విస్తరణపై ఇప్పటికే కసరత్తు చేస్తున్న హై కమాండ్.. సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం భట్టిలతో చర్చలు జరిగింది. సుదీర్ఘ చర్చల తరువాత కొత్తగా నలుగురు ఎమ్మెల్యేకు మంత్రి పదవులు ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, గడ్డం వివేక్, విజయశాంతి, సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, వాకిటి శ్రీహరి పేర్లను హై కమాండ్ దాదాపు ఖరారు చేసింది. ఇందులో నలుగురు వ్యక్తులకు మంత్రి పదవి, ఇద్దరు వ్యక్తులకు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో రాజగోపాల్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి పేర్లు మంత్రులుగా దాదాపు ఖరారయ్యాయి. ఇక ఇప్పటికే ఉన్న మంత్రి వర్గం నుంచి ఇద్దరు మంత్రులకు ఉద్వాసక కల్పించే యోచనలో కాంగ్రెస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లిస్ట్‌లో మంత్రి కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు పేర్లు ప్రముఖంగా వినిస్తున్నాయి. వీళ్లిద్దరినీ మంత్రి పదవి నుంచి తొలగించి వీళ్ల స్థానంలో కొత్త మంత్రులను నియమించబోతున్నారని టాక్. ఉగాది పూర్తైన తరువాత వీళ్లలో ఎవరెవరికి ఏ మంత్రిత్వశాఖ ఇవ్వబోతున్నారు అనేది ఫైనల్ చేయబోతోంది కాంగ్రెస్.

# సుప్రీం చీవాట్లతో . నష్టనివారణా చర్యల్లో సర్కార్

**హైదరాబాద్ :** కంచ గచ్చిబౌలి భూముల వివాదం కోర్టులు, ప్రతిపక్షాలు చుట్టుముట్టడంతో ప్రభుత్వం ఓ అడుగు వెనక్కి వేసింది. వివాద పరిష్కారానికి మార్గం కనుక్కునేందుకు వ్యూహరచన చేస్తోంది. అందుకే ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసింది. మంత్రులతో ఏర్పాటు చేసిన కమిటీ ఆందోళనకారులతో చర్చలు జరపనుంది. రోజు రోజుకు మరింత వివాదాస్పదమవుతున్న 400 ఎకరాల కంచ గచ్చిబౌలి భూములపై కీలక నిర్ణయం తీసుకుంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై ఆందోళ వ్యక్తం చేస్తున్న హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థులు, ప్రజాసంఘాలతో సంప్రదింపులు జరపనున్నారు. ఈ వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఎక్స్ ఖాతా ద్వారా వెల్లడించారు. ఉదయం నుంచి గచ్చిబౌలి భూ వివాదంలో చాలా పరిణామాలు జరిగాయి. ఓవైపు ప్రతిపక్షాలు ప్రభుత్వంపై విరుచుకుపడుతుంటే... మరో వైపు కోర్టులు వెంటాడాయి. హైకోర్టు, సుప్రీం కోర్టు రెండూ న్యాయస్థానాలు



కూడా ప్రభుత్వం తీరు, అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంలో ఉదయం విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. స్పాట్‌కు వెళ్లి ఏం జరుగుతుందో తెలుసుకొని మధ్యంతర నివేదిక ఇవ్వాలని హైకోర్టు రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. మధ్యాహ్నం 3.30కల్లా పూర్తి వివరాలు అందజేయాలని సూచించింది. ఈ నివేదిక అందిన వెంటనే విచారణ ప్రారంభించింది సుప్రీంకోర్టు. ఇందులో సీఎస్‌ను ప్రతివాదిగా చేర్చింది కోర్టు. అభ్యంతరాలు ఉన్నప్పుడు అత్యవసరంగా పనులు చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని నిలదీసింది. తమ ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని ఆదేశించింది. ఈ ప్రశ్నలపై అఫిడవిట్ దాఖలు చేయాలని విచారణను 16కు వాయిదా వేసింది. ఇది చాలా సీరియస్ అంశంగా చెప్పిన సుప్రీంకోర్టు వచ్చే వాయిదా వరకు పనులు పూర్తిగా నిలిపివేయాలని స్పష్టం చేసింది.

కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై హైకోర్టులో కూడా విచారణ సాగింది. ఇప్పటికే పనులు నిలిపివేయాలని ఆదేశించిన కోర్టుదాన్ని పొడిగించింది. విచారణ ఏడుకు వాయిదా వేసింది. కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు కూడా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

# నేడు విద్యుత్ ఉందని ప్రాంతాలు..

**రాజేంద్రనగర్/బండ్లగూడ/నార్సింగి,ఏప్రిల్ 04**
మైలార్ దేవ్ పల్లి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ తెలిపారు.సాయిబాబానగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు,గ్రీన్ విచ్ సబ్ స్టేషన్ పరిధిలోని రీగల్ గార్డెన్ విద్యుత్ పీటర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి నాలుగున్నర వరకు సుభాన్ కాలనీ ఫేస్ -1,మిలాన్ కాలనీ,అన్మోల్ గార్డెన్,బండ్లగూడ విద్యుత్ ఫీడర్ పరిధిలో సాయంత్రం నాలుగు గంటల నుండి 4:30 వరకు అయేషా కాలనీ, అలనగర్, మహమ్మద్ నగర్,కింగ్స్ ఎవెన్యూ, యూసఫ్ గుల్ శాన్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.



**కాటేదాన్ సెక్షన్ లో...**
పాటేదాన్ విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరల నిమిత్తం శనివారం మధ్యాహ్నం 3:30 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు దుర్గానగర్, దుర్గాహిల్స్,టీఎన్జీవో కాలనీ,అయ్యప్పస్వామి టెంపుల్,మైలార్ దేవ్ పల్లి కల్లు కాంపౌండ్, శాంతినగర్,గణేష్ నగర్,స్వప్న టాకీస్ ప్రాంతం, మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు లక్ష్మిగూడ గ్రామం,హౌసింగ్ బోర్డ్ కాలనీ,రాజీవ్ గృహకల్ప,వాంబే కాలనీ, బృందావన్ కాలనీ,గణేష్ నగర్,టీఎన్జీవోస్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్ తెలిపారు.

**గగన్ పహాడ్ లో..**
గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలో ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధి లో శనివారం ఉదయం 11 గంటల నుండి 11: 30 వరకు ఆప్కోకాలనీ,మధువన్ కాలనీ, పద్మశాలిపురం, శివాజీనగర్ విద్యుత్ పీటర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11:30 వరకు పాయల్ ఫుడ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10:30 నుండి 11 గంటల వరకు ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ పారిశ్రామిక ప్రాంతం, జలపల్లి ప్రాంతంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ రవీందర్ తెలిపారు.

**హిమాయత్ సాగర్ సెక్షన్ పరిధిలో...**
హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం వివిధ మరమత్తుల నిమిత్తం ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్నేహిత హిల్స్ విద్యుత్ ఫీడర్ పరిధిలో పి అండ్ టి కాలనీ, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్స్,కీర్తి రిచ్మండ్ విల్లాస్,మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఖాళీ మందిర్ విద్యుత్ పీటర్ పరిధిలో గల ప్రాంతాలైన ఇండస్ వ్యాలీ,సంజయ్ గాంధీనగర్, భవాని కాలనీ,బైరాగి గూడ,సుబ్రహ్మణ్య కాలనీ, రంగారెడ్డికాలనీ, దత్తాత్రేయ కాలనీ,వాల్మీకి ఆశ్రమం, శివపురి, గంధంగూడ గృహాలు,మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు హైదర్ షాకోట్ విద్యుత్ ఫీడర్ పరిధిలో గల ప్రాంతాలైన వెంకటేశ్వర కాలనీ,డైమండ్ వ్యాలీ, ప్రశిష్ట నగర్,తిరుమల గార్డెన్,రాధా రియల్ డ్రెస్ ఫేస్ -2,పావని హార్మోని విల్లాస్,బచ్పన్ స్కూల్ ఆఫ్ పద్మశ్రీ హిల్స్ ప్రధాన రహదారి,పిఅండ్ టికాలనీ, ఏబిసిడి, స్పెషల్ బ్లాక్స్,మ్యాపులే టౌన్, విశ్వాస్ టౌన్ ప్రాంతాలలో సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ అమర్ సింగ్ తెలిపారు.

**కిస్మత్ పూర్...**
కిస్మత్ పూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి 2:30 వరకు డాన్ బెస్కో విద్యుత్ ఫీడర్ పరిధిలో మిచెల్ పాలని, వినాయకనగర్,డీడీకాలనీ,కాళీ మందిర్, ఎన్ఎఫ్ సి కాలనీ,ఆదర్శనగర్,ఎక్సైజ్ అకాడమీ, అభ్యుదయ నగర్,అరుణోదయ నగర్, సంధ్యా నగర్,జిఆర్ నగర్, మాచన్నల్లి ఎంక్లేవ్, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు జన్నారం విద్యుత్ ఫిల్టర్ పరిధిలో గల ప్రాంతాలైన బ్యాంకుకాలనీ, గాయత్రినగర్ యాదవ మిత్ర కాలనీ,భారతీనగర్, విజయనగర్ కాలనీ, ఓల్డ్ గ్రామపంచాయతీ, పరిసర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ ఏ.మల్లేష్ రాజు తెలిపారు.

**నార్సింగి విద్యుత్ సెక్షన్ లో..**
నార్సింగి విద్యుత్ సెక్షన్ పరిధిలో వివిధ మరమ్మత్తుల నిమిత్తం శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ మణికంఠ తెలిపారు.ఈ సెక్షన్ పరిధిలోని మార్కెట్ యాడ్ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలో శనివారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు, మధ్యాహ్నం మూడున్నర నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఫెయిర్ ఫీల్డ్ కాలనీ, ఈవివి కాలనీ,పైనీరు కాలనీ,వెంకటేశ్వర కాలనీ, వివేకానంద విద్యుత్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుండి 11 గంటల వరకు నార్సింగి గ్రామం, నార్సింగి హైట్స్,క్యూబా కాలనీ, కాస్వ కాలనీ, వివేకానందనగర్,బాలాజీ నగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 నుండి 11 గంటల వరకు మంచిరేవుల,గ్రీన్ ల్యాండ్,జై హిందూ కాలనీ,న్యూ నార్సింగి విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10:00 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ విద్యుత్ సరఫరా అంతరాయానికి సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# తీర ప్రాంత పరిరక్షణలో నౌకాదళ అసమాన సేవలు



భారత దేశంలో క్రి.పూ.2300లో ప్రస్తుత గుజరాత్ లోని మంగ్రోల్ దగ్గర మొట్ట మొదటి నౌకాతీరం నిర్మించబడినది. క్రీ.పూ. 4వ శతాబ్దంలో మౌర్య సామ్రాజ్యంలో మొదటిసారి నౌకా విభాగాన్ని ఏర్పరిచారు. చంద్రగుప్త మౌర్యుడి ప్రధానమంత్రి అయిన చాణక్యుడు తాను రచించిన అర్థ శాస్త్రంలో నవాధ్యక్ష పేరుతో నదీ జలాల వినియోగం గురించి నిర్దేశించాడు. బ్రిటిష ప్రభుత్వం భారత దేశాన్ని పాలిస్తున్నప్పుడు 1830లో రాయల్ ఇండియన్ నేవిని ఏర్పరిచారు. ఇది 1946 నాటికి 78 ఓడలు, 2000 మంది నిబ్బంది కలిగి ఉండేది. 26 జనవరి 1950 న భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చిన రోజున నౌకా దళానికి ఇండియన్ నేవిగా, వాహకాలకు ఇండియన్ నావల్ షిప్ గా పేరు పెట్టారు. 1961లో జరిగిన ఆపరేషన్ విజయ్ లోఇండియన్ నేవి మొట్ట మొదటి సారి యుద్ధంలో పాల్గొన్నది. 1965లో జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో నేవి ఎక్కువ పాల్గొనక పోయిన తీర ప్రాంతాల పరిరక్షణలో కీలకపాత్ర వహించింది. 1971లో జరిగిన భారత్ - పాక్ యుద్ధంలో నేవి విశిష్టమైన పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో పాకిస్తాన్ దగ్గర ఉన్న అత్యంత ప్రమాదకరమైన పి ఎన్ ఎస్ ఘాజి జలాంతర్గామిని ద్వసం చేసి సముద్రంలో ముంచి వేసిన ఘనత ఐ ఎన్ ఎస్ - రాజ్ పుత్ కు దక్కుతుంది. ఐ ఎన్ ఎస్ నిర్ఘాట్, ఐ ఎన్ ఎస్ నిపత్ లు కరాచీ పోరను చుట్టిముట్టి మిగిలిన పాకిస్తాన్ పోర్టులతో రాకపోకలను, పాక్ సైన్యానికి సహాయాన్ని అడ్డుకొని భారత దేశానికి విజయాన్ని అందించడంలో ముఖ్యపాత్ర వహించాయి. భారతదేశ నావికా దళం భారత సైనిక దళాల యొక్క సముద్ర విభాగం, భారతదేశ రాష్ట్రపతి నౌకాదళానికి సర్వ సైన్యాధ్యక్షుడు. కేవలం దేశ రక్షణకే కాకుండా మానవతా సహాయాలకు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నపుడు సహాయం కొరకు భారత ప్రభుత్వం నేవీని వినియోగిస్తుంది. 2004లో దక్షిణ భారత దేశాన సునామి సంభవించి నపుడు కొద్ది గంటల్లోనే నేవి 27 నౌకలు, 19 హెలీకాప్టర్లు, 06 యుద్ధ విమానా నౌకలు, 5000 మంది సిబ్బందితో ముందుగా సహాయ చర్యలు చేపట్టడం ఇదే ప్రథమం. భారత నావికాదళం దేశం యొక్క సముద్ర సరిహద్దులను భద్రపరచుటలో, ఓడరేవు సందర్శనల ద్వారా, భారతదేశం అంతర్జాతీయ సంబంధాలను విస్తరించుటంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఉమ్మడి వ్యాయా మాలు, మానవతావాద మిషన్లు, విపత్తు ఉపశమనం మొదలైనవి వారి కర్తవ్యాలు. ఆధునిక భారతీయ నౌకాదళం హిందూ మహాసముద్ర ప్రాంతంలో తన స్థానాన్ని మెరుగు పరిచేందుకు వేగవంతమైన పునర్నిర్మాణంలో భాగంగా ఉంది. ఈ నివేదిక ప్రకారం 58,000 మంది సిబ్బంది, విమాన వాహక నౌక, పెద్ద రవాణా ఓడ, 15 యుద్ధ నౌకలు, 8 గైడెడ్ మిస్సైల్ డిస్ట్రాయర్లు, 24 కొర్వెట్టెలు, 13 సంప్రదాయ జలాంతర్గాములు, 1 అణు దాడి జలాంతర్గామి, 30 పెట్రోల్ ఓడలు, వివిధ సహాయక నౌకలు మొదలైనవి భారత నావికాదళంలో భాగం. భారత నావికా దళంలో తూర్పు కమాండ్ - విశాఖపట్నం, పశ్చిమ కమాండ్ - ముంబాయి దక్షిణ కమాండ్ - కోచి, అండమాన్ నికోబార్ నావల్ - పోర్ట్ బ్లెయిర్ అనే 4 కమాండ్ లు ఉన్నాయి. 1985 నుండి అణు జలాంత ర్గాములను నిర్మించడానికి కల్పాక్కం వద్ద ఉన్న అణు కేంద్రంతో కలసి నేవి కృషి చేస్తోంది. 1987లో భారత నౌకాదళంలో జలాంతర్గాముల విభాగాన్ని ఏర్పాటు చేశారు. జలాంత ర్గాముల నుండి టార్పిడో అను క్షిపణులను ప్రయోగిస్తారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన మొట్ట మొదటి సబ్ మెరైన్ - ఐ ఎన్ ఏస్ షల్కి. 8 డిసెంబర్ 1967లో భారత నౌకాదళంలో ప్రవేశపెట్ట బడిన తొలి జలాంతర్గామి - ఐఎన్ఏస్ కల్వరి.

## సంపాదకీయం

# బెట్టింగ్ యాప్‌లను నిషేధించలేరా?

ఆన్‌లైన్ బెట్టింగులలో కాసినో యాప్‌ల నుండి పోకర్, రౌలెట్, బ్లాక్ జాక్, జంగ్లీ, రమ్మీ వంటి వాటితో పాటు లాటరీ యాప్‌లు.. ఇలా చెప్పుకుంటూపోతే కోకొల్లలు. ఇవన్నీ ఎక్కడో విదేశాల నుండి నడిపిస్తున్నా మన రాష్ట్రాల్లో మరింత ప్రభావం చూపిస్తున్నాయి. ఇటీవల హైదరాబాద్ మెట్రో రైల్లో ఓ బెట్టింగ్ యాప్‌ను అడ్వర్టైజ్ చేసినప్పుడు పెద్ద ఎత్తున వ్యతిరేకత రావడంతో తొలగించాల్సి వచ్చింది. ఈ బెట్టింగ్ యాప్‌లను సినీ, క్రీడా స్టార్లు ప్రమోట్ చేయడంతో ఈ మోజులో సామాన్యులూ పడుతున్నారు. వీటికి తోడు గంజాయి, ఇతర మాదకద్రవ్యాల చెలామణీ విపరీతంగా పెరిగింది. పెద్ద పెద్ద సెలబ్రెటీలు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకుల పిల్లలు దొరికిపోవడం చూస్తున్నాం.ఇక సంక్రాంతి వచ్చిందంటే చాలు. కోడిపందేలు పెద్దఎత్తున జరుగుతాయి. కోర్టులు వీటిని నిషేధించినా రాజకీయ నాయకులే దగ్గరుండి మరీ కోడిపందేలు ఆడించడం చూస్తున్నాం. యువతతో పాటు స్కూల్ పిల్లలు సైతం వారి తల్లిదండ్రుల ఫోన్లలో ఈ యాప్‌లను డౌన్‌లోడ్ చేయడం, ఫోన్ నుండే యుపిఐ ల ద్వారా లక్షల్లో డబ్బులు పోగొట్టుకున్న ఘటనలు మన కళ్ల ముందే కనబడుతున్నాయి. నిర్దిష్టంగా లెక్కలు లేకపోయినా వీటి పర్యవసానంగా ఆత్మహత్యలు చేసుకున్నవారు, తమ ఆస్తులను అమ్ముకున్నవాళ్లు కూడా ఉన్నారు. ఆర్థికంగా అనేక కుటుంబాలు చితికిపోయాయి. వీటి కోసం హత్యలు కూడా జరిగినట్టు వార్తలు. ఈ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, యూట్యూబర్లు కొంతమంది ఇవి నిషేధించినవని, వీటి తీవ్రత ఈ స్థాయిలో ఉంటుందని తెలియక ప్రమోట్ చేశామని తప్పించుకుంటున్నారు. ఇదే బెట్టింగ్ క్రీడలో వందల కోట్ల రూపాయలు కాజేసిన వారిపై ఇక్కడ కేసులు నమోదు కావడంతో దుబారు లాంటి దేశాలకు పారిపోయినా ప్రభుత్వాలు కళ్లప్పగించి చూస్తున్నాయి. ఈ బెట్టింగ్ యాప్‌లపై 'పబ్లిక్ గేంబ్లింగ్ యాక్ట్ 1867' వచ్చినా, అనంతర కాలంలో వీటిపై నిర్ణయాధికారం ఆ యా రాష్ట్రాలకు వదిలేయడంతో అడ్డూఅదుపూ లేకుండా పోయింది. మన రాష్ట్రంలో 1974లో ఎ.పి. గేంబ్లింగ్ యాక్ట్ వచ్చినా గోవా, సిక్కిం తదితర రాష్ట్రాల్లో ఉండడంతో ఇక్కడ నియంత్రణ సాధ్యం కాలేదు. ఈ బెట్టింగ్ ఆటల ప్రభావం మరింత పెరగడంతో 2023లో 174 యాప్‌లను నిషేధించినా ఇంకా అనేక యాప్‌లకు అనుమతులు ఉండడం, మరికొన్నిటిని విదేశాల నుండి నిర్వహిస్తుండడంతో ఈ జూదం మోజు మన దేశంలో కూడా తీవ్రంగా ఉంది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 28 శాతం జి.ఎస్.టి వసూలు చేస్తున్న మన ప్రభుత్వానికి ఏడాదికి 7 వేల కోట్లు ఆదాయం వస్తున్నది. వచ్చే ఏడాది 14 వేల కోట్లు జిఎస్‌టి వసూళ్ల టార్గెట్‌గా పెట్టుకున్నట్లు కేంద్ర రెవెన్యూ సెక్రటరీయే ప్రకటించారంటే దీని ఆదాయంపై ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వున్నదో అర్థమౌతోంది. ప్రజలు ఎలా పోయినా పరవాలేదు. మా ప్రభుత్వానికి ఆదాయం రావాలనే ధోరణి ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అంటే సులభంగా ఆదాయం రావడమనేది ప్రజలకే కాదు, ప్రభుత్వాలకు కూడా అలవాటయ్యిందనే వాదనలకు బలం చేకూర్చినట్లయ్యింది. పన్నుల రూపంలో ఆదాయం వస్తుందనే పేరుతో దీనిపై నియంత్రణ చేయకపోవడం దుర్మార్గం. ఈ ఆన్‌లైన్ జూదానికి యువత బానిసలు అవుతుంటే.. విలాసాల కోసమో, సులువుగా డబ్బు సంపాదించేయాలనే యావతోనో మోసపోతుంటే... అది ప్రమాదమని తెలిసి, తప్పు అని గ్రహించినా ప్రభుత్వాలు ఎందుకని ఎటువంటి నియంత్రణ చర్యలు తీసుకోవడం లేదు? సాంఘికంగా ఇంతటి ప్రభావాన్ని చూపుతున్నవాటిని ఎందుకు నిషేధించలేకపోతున్నవి? కేవలం వీటి ద్వారా ప్రభుత్వాలకు వచ్చే ఆదాయమే కొలమానమా? ఇది పెద్ద మాఫియాగా మారడం, హవాలా రూపంలో డబ్బును చలామణీ చేయడం, ఇవి ప్రభుత్వాలనే శాసించే స్థాయికి వెళ్లాయంటే దీని వెనుక ఉన్న సూత్రధారులు ఎంత బలమైనవారో ఊహించవచ్చు! కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి దేశభక్తి గురించి నిత్యం వల్లె వేస్తూ వుంటుంది. మరి యువత ఈ బెట్టింగ్, జూదం యాప్‌ల ద్వారా నాశనమైపోతుంటే పట్టనట్లుండడం ఏం దేశభక్తి? ఇటువంటి వాటిని నిషేధించవద్దని ఎవరూ చెప్పలేదు. మరి ఎందుకు నిషేధించడం లేదు? అనేక దేశాల్లో 1949 లోనే ఇటువంటి బెట్టింగ్, జూదాలను సంఘ విద్రోహ చర్యలుగా పరిగణించి నిషేధించాయి. మన దేశంలో కూడా దేశవ్యాప్తంగా ఒకే చట్టం రావాలి. వీటిని అడ్డగోలుగా ప్రమోట్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వీటి సూత్రధారులను, మోసగించి విదేశాలకు పారిపోయిన వారిని దేశంలోకి రప్పించి వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి. యువత బెట్టింగ్, జూదం, మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుండా కౌన్సిలింగ్ సెంటర్ల ద్వారా పరివర్తన కలిగించాలి. యువతకు ఉపాధి కల్పనపై ఇచ్చిన హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలి. కుటుంబాల్లో కూడా ఇటువంటి జూదాల జోలికి వెళ్లకుండా రెగ్యులర్‌గా కనిపెట్టుకుంటూ ఉండాలి. అప్పుడే యువతను ఈ బెట్టింగుల నుండి కాపాడుకోగలం.

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం






**అంబేద్కర్ ను అవమానిస్తే ఊరుకునేది లేదు..**
**జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు..**
**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి అధ్యక్షతన**

**ఉప్పల్,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ,దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.బీఆర్ అంబేద్కర్ ను "అవమానించేలా"పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది.ఏఐసీసీ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లేఅవుట్ లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో గురువారం రాత్రి ఈ కార్యక్రమం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గ కో- ఆర్డినేటర్ శోభారాణి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి విచ్చేసి మాట్లాడారు.అంబేద్కర్ రాసిన మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ,దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ అంబేద్కర్‌ను గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కాంగ్రెస్ సీనియర్ నాయకులు,టీపీసీసీ ప్రతినిది తోఫిక్,అంజి రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజేందర్, సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి, చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి, కృష్ణారెడ్డి,మురళి గౌడ్, లింగంపల్లి రామకృష్ణ, హెచ్ ఆర్ మోహన్, బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి, బజాజ్ జగన్నాథ గౌడ్, ఆకిటి ఆగంరెడ్డి,కొంపల్లి బాలరాజు,ప్రకాష్ రెడ్డి, గణేష్ నాయక్,కంది శ్రావణ్ రెడ్డి,ఉప్పల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారం అరుణ్ పటేల్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు అమరేశ్వర్, డివిజన్ అధ్య క్షులు రఫీక్,కాసెట్టి ప్రసాద్,సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, అంజయ్య,కప్పర సాయికిరణ్ గౌడ్, బండారి శ్రీకాంత్ గౌడ్,రాజేష్ ముదిరాజ్, జి.విజయ్ కుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ, ఎస్టి, బీసీ మైనారిటీ,మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యుఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ లో కార్పొరేటర్ బండారు శ్రీవాణితో కలిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ లోని సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి బద్ది పోచమ్మ టెంపుల్ వరకు వయా ఇంద్రానగర్ జెండా వరకు రూ.85 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు పనులకు శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావుతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్ధి కోసం శాశక్తులకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పది డివిజన్లకు అవసరమైన నిధులు తీసుకువస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ఆయన వెల్లడించారు.అనంతరం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ....ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు అవసరమైన కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారు వెంకట్రావు,ముత్యనేని జగదీష్,రేవు నరసింహా కురుమ, సంకూరి కుమారస్వామి,నాగేష్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి,సర్వ బాబుయాదవ్,సూరం శంకర్,జహంగీర్, బోసాని పవన్ కుమార్ డివిజన్ నాయకులు,కార్యకర్తలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**సరైన వైద్య నిపుణులను నియమించాలి..**




**బెల్లంపల్లి,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమస్యలను పరిష్కరించాలని,సరైన వైద్య నిపుణులను నియమించాలని యంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్ జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ జోడించండి కిరణ్ కుమారి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ...పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఉందని, పేరుకే 100 పడకల ఆసుపత్రి అని నాతో పాటు తెలంగాణ వైద్య విధాన పరిషత్ దీనిని వంద పడకల ఆసుపత్రిగా గుర్తించలేదని,30 పడకల ఆసుపత్రికి పరిమితమైందని,బడ్జెట్ విషయంలోనూ అదే విధంగా ఉందని,స్పెషలిస్టు డాక్టర్లు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు.జనరల్ ఫిజీషియన్ కూడా లేరని, సరైన డాక్టర్లు,వైద్య పరికరాలు లేక జబ్బులతో వచ్చిన రోగులను మంచిర్యాలకు పంపిస్తున్నారని, ఆస్పత్రిలో అడ్మిట్ అయిన రోగులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడం లేదని మండిపడ్డారు.తీవ్రమైన సిబ్బంది కొరత ఉందని, పలుమార్లు సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఎటువంటి ప్రయోజనం లేదని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి ఈ 30 పడకల ఆసుపత్రిగా కొనసాగుతున్న ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చే విధంగా చర్యలు తీసుకొని బడ్జెట్ను ఇప్పించాలని, ఆసుపత్రికి సరిపోయే సిబ్బందిని స్పెషలిస్ట్ డాక్టర్లను అందుబాటులో ఉంచి నాణ్యమైన వైద్యాన్ని అందించాలని తెలిపారు.24గంటలు ఎమర్జెన్సీ సేవలను కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని, టెక్నీషియన్, లను అందుబాటులో ఉంచాలని, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.మరొక గైనకాలజిస్ట్ డాక్టర్ ను నియమించి ప్రతిరోజు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేయాలని, ఎప్పటికప్పుడు మీటింగ్లు ఏర్పాటు చేస్తూ ఆసుపత్రి సమస్యలను తెలుసుకుంటూ ఉండాలని,వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సురేష్,తేజ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నాయకులు పుష్పరాజ్ తండ్రి బాలరాజుని పరామర్శించిన

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**




**ఉప్పల్,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుష్పరాజ్ తండ్రి బాలరాజు ఇటీవల కారు ప్రమాదంలో గాయపడ్డారు. బేగంపేట్ కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ చికిత్స పొందుతుండగా అక్కడికి వెళ్లి వారిని పరామర్శించారు. అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాస్పిటల్ డాక్టర్లతో మాట్లాడి పుష్ప రాజ్ తండ్రి బాలరాజుకి మెరుగైన వైద్యం అందించాలని, ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హాస్పిటల్ సిబ్బందిని కోరారు.

## న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ విధులు బహిష్కరించిన బెల్లంపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు



**బెల్లంపల్లి,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** గోదావరిఖనిలో న్యాయవాదిపై జరిగిన దాడిని నిరసిస్తూ బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం బార్ అసోసియేషన్ సభ్యులు కోర్టు విధులను బహిష్కరించారు.ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చేను రవికుమార్ మాట్లాడుతూ. న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై దాడులు హేయమైన చర్య అన్నారు.ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలోకి తేవాలని ప్రభుత్వాన్ని కోరారు.న్యాయవాదిపై దాడి చేసిన వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలుతీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి బార్ సోసియేషన్ అధ్యక్షుడు అంకెం శివకుమార్,ఉపాధ్యక్షుడు జి.అనిల్,ప్రధాన కార్యదర్శి చేను రవికుమార్, జాయింట్ సెక్రెటరీ సునీల్ కుమార్,ట్రెజరర్ కుమార్,ఎగ్జిక్యూటివ్ మెంబర్ అద్దూరి ప్రతాప్ పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణపతి నాగదేవతాలయంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవానికి భారీ ఏర్పాట్లు..



**ఉప్పల్,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** ఉప్పల్ సౌత్ స్వరూపనగర్ శ్రీ లక్ష్మీ గణపతి నాగదేవత ఆలయంలో శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం ఈ నెల 6వ తేదీ ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఉత్సవ కార్యనిర్వాహ కమిటీ ప్రతినిధులు తెలిపారు.శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని,కళ్యాణంలో భాగంగా గణపతి పూజ,అభిషేకము,స్వామివార్ల అలంకరణ తదుపరి కళ్యాణ మహోత్సవ క్రతువు ప్రారంభించబడుతుందని వివరించారు.పూజా కార్యక్రమం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి ఆధ్వర్యంలో కళ్యాణం జరగనుంది.భక్తులు,కాలనీ ప్రజలు కళ్యాణంలో పాల్గొని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు పొందగలరని,లోక కళ్యాణం గుర్తి చేసే కళ్యాణం అనంతరం ప్రసాద వితరణ ఉంటుందని వివరించారు.సాయంత్రం పురవీధులలో స్వామి వారి ఊరేగింపు ఐదు గంటలకు ప్రారంభం అవుతుందని, ఊరేగింపులో కాలనీ పెద్దలు,భక్తులు,సేవకులు అధిక సంఖ్యలో పాల్గొవాలని తెలిపారు.సౌత్ స్వరూప్ నగర్ పెద్దలు,ఆలయ ధర్మకర్తలు నామా విశ్వనాథం,కృష్ణయ్య,బండ్ల కృష్ణ,శివప్రసాద్,మహేష్ కుమార్,శ్రవణ్ కుమార్ గౌడ్,భరత్,శంకర్,అనిల్, నామా కార్తీక్,ఐలేష్,గురుమూర్తి,పంజాల వెంకటయ్య ఉమా,వరుణ్ కుమార్,రాళ్ళపల్లి శివ, నామా కార్తీక్,అనిత,తదితరులు ఆలయంలో సమావేశమై భక్తులు అందరూ పాల్గొని కళ్యాణాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బీఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభ జయప్రదం చేయండి





**బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు..**

**ఉప్పల్,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ నేపథ్యంలో అధినేత కేసీఆర్ అధ్యక్షతన,హైదరాబాద్,ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాల పార్టీ ముఖ్య నేతలతో సన్నాహక సమావేశం జరిగింది.శుక్రవారం ఎర్రవెల్లి నివాసంలో శుక్రవారం జరిగింది.ఈ సందర్భంగా కెసిఆర్ మాట్లాడుతూ. రజితోత్సవ మహాసభను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని నేతలకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి,మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్సీలు షంభీపూర్ రాజు, నవీన్ రావు, వాణిదేవి, దాసోజు శ్రవణ్,ఎమ్మెల్యేలు కె.పి.వివేకానంద, మాధవరం కృష్ణారావు, పద్మరావుగౌడ్,మాగంటి గోపీనాథ్, దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ముఠాగోపాల్, మర్రి రాజశేఖర్ రెడ్డి, కాలేరు వెంకటేష్,మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేష్ రెడ్డి,డా.మెతుకు ఆనంద్,పైలట్ రోహిత్ రెడ్డి,మంచిరెడ్డి కిషన్ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు కార్తీక్ రెడ్డి,మన్నె గోవర్ధన్ రెడ్డి,ముఠా జయసింహ,మాజీ చైర్మన్ మన్నె క్రిశాంక్,మాజీ చైర్మన్ గజ్జెల నగేష్, కుమారి నివేదిత సాయన్న, పంజుగుల శ్రీశైల్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కిలో బరువుతో పుట్టిన శిశువును రక్షించిన వైద్యుడు ప్రదీప్ రావు





**రామయంపేట,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** రామయంపేట మండలం పర్వతాపూర్ తాండాకు చెందిన వీణ,మధు దంపతులకు కిలో బరువుతో రామాయంపేట పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర పిల్లల దవాఖానాలు శిశువు జన్మించడం జరిగింది.దీంతో వైద్యుడు డాక్టర్ ప్రదీప్ రావు ఆధ్వర్యంలో శిశువుకు ఆక్సిజన్ సహాయంతో ప్రత్యేక చికిత్స 25 రోజులపాటు అందించి బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది.దీంతో సంతోషపడ్డ బాలుని తల్లిదండ్రులు డాక్టర్ ప్రదీప్ రావుతో పాటు ఆసుపత్రి సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.అనంతరం డాక్టర్ ప్రదీప్ రావు మాట్లాడుతూ...నెలలు ఉండిందాకా ముందు పుట్టడం వల్ల బాబు పట్ల ఆరోగ్య సమస్యలు వచ్చాయని,అలాగే ఎవరైనా తక్కువ బరువుతో పిల్లలు పుడితే తమ ఆసుపత్రిలో ప్రత్యేకమైన పరికరాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు.సాధ్యమైనంతవరకు తల్లి బిడ్డల ఆరోగ్యంతో పాటు ప్రాణాలు కాపాడడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

# పేకాట స్థావరంపై దాడి చేసి 9 మందిని పట్టుకున్న జన్నారం పోలీసులు

**పేకాట స్థావరంపై దాడి చేసి 9 మందిని పట్టుకున్న జన్నారం పోలీసులు..**

**రూ.62 వేలు నగదు,9 సెల్ ఫోన్లు స్వాధీనం..**

**ఓవైపు పోలీసుల నిరంతరం దాడులు..మరోవైపు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ప్రియుల దందా**

**పోలీసులకు పట్టుబడి కటకటాల పాలవుతున్న పేకాటరాయుళ్లు..**



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జిల్లా జన్నారం మండల పోలీస్ స్టేషన్ పరిధి కలమడుగు గ్రామ శివారులోని గురువారం అర్ధరాత్రి ఓ కోళ్ల ఫారం లోని రహస్యంగా డబ్బులు పందెం పెట్టి పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు జన్నారం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గుండేటి రాజ వర్ధన్ తన సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి 9 మంది పేకాట ఆడుతున్న పేకాటరాయులను పట్టుకొని రూ.62 వేలు నగదు,9 సెల్ఫోన్లను, స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన వారిలో రెవాజిపేట్ కు చెందిన దాసు కుమారుడు గుంజి వెంకటేష్,గుడిసిరియాల గ్రామానికి చెందిన కొంపల్లి రాజం కుమారుడు నరసయ్య,బుట్టాపూర్ గ్రామానికి చెందిన లింగయ్య కుమారు బందెల శంకర్,రేవోజీపేట్ గ్రామానికి చెందిన లింగన్న కుమారుడు కృష్ణ,కలమడుగు గ్రామానికి చెందిన పోషగౌడ్ కుమారుడు తిరి శ్రీనివాస్ గౌడ్, అదే గ్రామానికి చెందిన భీమయ్య కుమారుడు శ్రీరాముల రాజేశం,మురిమడుగు గ్రామానికి చెందిన పోతుగంటి రామాగౌడ్ కుమారుడు శ్రీనివాస్, కలమడుగు గ్రామానికి చెందిన మల్లయ్య కుమారుడు జక్కుల తిరుపతి,అదే గ్రామానికి చెందిన రెహమాన్ కుమారుడు మొహమ్మద్ అబ్దుల్ యాసీన్,తొమ్మిది మందిపై కేసు నమోదు చేసి పట్టుబడిన నగదు,సల్ఫోన్లను,పేకాట ముక్కలను పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారణ చేపట్టినట్లు జన్నారం ఎస్ఐ రాజవర్ధ తెలిపారు.అక్రమాలకు పాల్పడితే ఎంతటి వారైనా సహించేది లేదని చట్టరీత్యాచార్యులు తప్పవని ఆయన తెలిపారు.

## నేడు చిలుకానగర్ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం..

**విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి**




**చిలుకానగర్,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** సంబర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఈనెల 5వ తేదీ శనివారం వివిధ శాఖపరమైన మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతున్నట్లు చిలుకానగర్ సెక్షన్ విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. సూర్య హిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం తొమ్మిది గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.ఆ సమయంలో నార్త్ బాలాజీ హిల్స్,రాజశేఖర్ కాలనీ,సూర్య హిల్స్, నవోదయ కాలనీ,ఈదయ్యనగర్,న్యూ హేమనగర్, హేమానగర్,కుమ్మరి కుంట,న్యూరాంనగర్ తదితరు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.హేమనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వివరించారు. ఆ సమయంలో వాసవినగర్,మల్లయ్యనగర్,గాయత్రి హిల్స్,రెడ్డి కాలనీ, తిరుమల మిడోస్ కాలనీ,సాన్వి అపార్ట్మెంట్, హేమనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.దేవేందర్ నగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు తెలిపారు.ఆ సమయంలో దేవేందర్ నగర్, అంబేద్కర్ నగర్ గౌతమినగర్,రాజీవ్ నగర్,టుబికే రాజీవ్ నగర్, జ్యోతినగర్ తదితర ప్రాంతం విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఈ వినయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కుక్కల దాడిలో జింక మృతి..



**రామాయంపేట,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** కుక్కలు దాడి చేయగా జింక మృతి చెందిన సంఘటన రామయంపేట మండలం తునిగేండ్ల గ్రామ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది.అటవీ ప్రాంతం నుండి బయటకు వచ్చిన జింకపై కుక్కలు దాడి చేయగా తీవ్ర గాయాలయ్యాయి. విషయాన్ని కొందరు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా అధికారులు వచ్చేసరికి చనిపోయినట్లు సమాచారం.

## దరఖాస్తుల స్వీకరణలో జాగ్రత్తలు పాటించాలి..

**జెడ్పి సీఈవో ఎల్లయ్య**



**రామయంపేట,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన రాజు యువ వికాస యోజన పథకం దరఖాస్తులను సేకరించడంలో జాగ్రత్తలు పాటించాలని జెడ్పి సీఈవో ఎల్లయ్య పేర్కొన్నారు.శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏంపిడిఓ షాజలుద్దీన్,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పేదోడికి ఇందిరమ్మ ఇంటి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వినోద్





**బెల్లంపల్లి,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు వెళ్తున్నానని ఎమ్మెల్యే వినోద్ తెలిపారు.బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీలో అర్హులకు మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల భూమిపూజలో పాల్గొని ఇంటి పునాదులకు ముగ్గు పోసి ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు కట్టించే బాధ్యత తానే తీసుకుంటానని స్పష్టం చేశారు. ఎవరికి రాలేదని బాధపడవద్దని, అందరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం తప్పకుండా వస్తుందని రానివారు మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవచ్చని ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేటట్టుగా చేసే బాధ్యత తమదని, బెల్లంపల్లి డెవలప్ చేయడమే తమ లక్ష్యమని,ఎవరు ఏమన్నా బెల్లంపల్లి డెవలప్ చేయడమే నేను తీసుకున్న ఎజెండా అని బీదవారికి ఇందిరమ్మ పథకం ప్రభుత్వం నుండి ఏ పథకం వచ్చినా తాము దగ్గరుండి వారికి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్, దీపక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమావతిపేటలో హరిజన బస్తీ స్మశానవాటికలో బోర్ సమస్యను పరిష్కరించాలని తోకల శ్రీనివాస్‌రెడ్డికి వినతి



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ నియోజకవర్గం పరిధిలోని ప్రేమావతిపేట్ స్మశానవాటికలో సమస్యను పరిష్కరించాలని దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కోరని సదానంద్,ప్రధాన కార్యదర్శి కోరని బాల్ రాజ్,లు రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. బుద్వేల్ హరిజన బస్తీకి సంబంధించిన స్మశానవాటిక ప్రేమావతిపేట్ పరిధిలోకి వస్తుందని,బోర్ చెడిపోవడంతో త్రి ఫేస్ కరెంట్ అవసరం ఉందన్నారు. తోకల శ్రీనివాస్ రెడ్డి కార్పొరేటర్ పరిధిలోకి వస్తుండడంతో గతంలో కూడా స్మశానవాటికకు తన సొంత నిధులతో నిర్మించారన్నారు. ఈ మేరకు తోకల శ్రీనివాస్‌రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలవుతుందన్నారు.

# ఉప్పల్ - నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు పూర్తి చేయాలని ఉప్పల్ అఖిలపక్షం ఆధ్వర్యంలో ర్యాలీ..





**ఉప్పల్,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** ఉప్పల్ – నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ (ఫ్లైఓవర్) నత్తనడకన నడుస్తున్న నిర్మాణ పనులకు వ్యతిరేకంగా శుక్రవారం ఉప్పల్ అఖిలపక్షం ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా అఖిలపక్ష నాయకులు, వర్తక సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఉప్పల్ లక్ష్మారెడ్డి కాలనీ నుండి ఉప్పల్ తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. సమస్యను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన పరిష్కారం చూపాలని రెవిన్యూ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ...ఎలివేటెడ్ కారిడార్ పనులు ప్రారంభమై ఏడు సంవత్సరాలు కావస్తున్నా ఇంతవరకు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. నారపల్లి నుంచి ఉప్పల్ రింగ్ రోడ్ వరకు వచ్చే వాహన దారులు ప్రజలు అనునిత్యం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్షం నాయకులు మేకల మధుసూదన్ రెడ్డి,మేకల శివారెడ్డి,మేకల హనుమంత్ రెడ్డి,కంది కంటి అశోక్ కుమార్ గౌడ్, బజారు జగన్నాథ్ గౌడ్,గోనె అర్జున్ రెడ్డి,సల్ల రాజి రెడ్డి,సల్ల వీరారెడ్డి, అరటి కాయల భాస్కర్ ముదిరాజ్ నేర్ధం భాస్కర్ గౌడ్ జెల్లి మోహన్ మహంకాళి లక్ష్మణ్ ముదిరాజ్ బోమ్మగొని దాస్ గౌడ్,జి.శ్రీనివాస్ శర్మ మహంకాళి నరసింహ ముదిరాజ్,బిక్కుమల్ల రమేష్ గుప్తా,బిక్కుమల్ల సుధాకర్ గుప్తా,నాగరిగారి వెంకటయ్య,మేకల భాస్కర్ రెడ్డి,మేకల సంతోష్ రెడ్డి, గిరి రామకృష్ణ, శ్రీనాథ్ రెడ్డి,అంజి రెడ్డి,లింగారెడ్డి సుధాకర్ రెడ్డి,జీవన్ రెడ్డి,కల్లూరు వేణు,రామయ్య పూడూరి జితేందర్ రెడ్డి,అన్య బాలకృష్ణ,చింతల నరసింహారెడ్డి,వేముల సంతోష్ రెడ్డి,బింగి భరత్ గౌడ్,వంశీకృష్ణ ముదిరాజ్,పంగా మహేందర్ రెడ్డి, బూత్కూరి సాయి,పంగా రాజేశ్వర్ రెడ్డి,తిక్క ప్రకాష్, మంచి కంటి రాజ వర్ధన్ గుప్తా,సుక్క కిరణ్ కుమార్, కాయ హనుమంతు,గజ్జల సత్యరాజ్ గౌడ్,ఏచూరి యాదగిరి,రంగ భాస్కర్ గౌడ్,నవీన్ గౌడ్, జహంగీర్, ఉపేందర్,నరేంద్ర చౌదరి,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

### సాహితిని ఆశీర్వదించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్



**నాచారం,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** నాచారం కార్పొరేటర్ కూతురు సాహితి పుట్టినరోజు సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు శుభాశీస్సులు అందజేశారు.నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ కుమార్తె సాహితీ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం ఎర్రవల్లిలోని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఫామ్ హౌస్ కు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డితో కలిసి వెళ్లి కలవడం జరిగింది. ఈ సందర్భంగా కెసిఆర్ సాహితీ పుట్టినరోజు సందర్భంగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుమారుడు సాయిదేవ్ తదితరులు పాల్గొన్నారు.

### పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ద్యేయం..




**అందోల్,ఏప్రిల్ 04 (సూర్యారేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పంపాడ్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజానర్సింహా ఆదేశాల మేరకు పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణిని రాయికోడ్ మండలం ఎన్.యస్ యు ఐ ఉపాధ్యక్షులు యం.డి అతిక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చమ్మభాయ్,కాంగ్రెస్ పెద్దలు అప్పారావు సిరాజ్,రహీమ్,రాంపటేల్,మొహమ్మద్,ఖలీల్, శరామన్న, ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన డాక్టర్ మోహన్ నాయక్



**నిజాంపేట,ఏప్రిల్04(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన సంఘాల వినోద ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి ఆర్థిక పరిస్థితి లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్,దృష్టికి తీసుకువెళ్లగా ఆయన శుక్రవారం స్వయంగా వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 25 కేజీల బియ్యం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆత్మీయ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి,మాజీ ఉపసర్పంచ్,ఎంపీటీసీ బాల్ రెడ్డి,మోహన్ రెడ్డి,బాజ బాబు,సాకలి ముత్తయ్య, రాజు నాయక్,నరేందర్ నాయక్,మాజీ ఉపసర్పంచ్ బాబు నాయక్,మహేందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

### రాజీవ్ వికాస్ పతకాన్ని సద్వినియోగం చేసుకోవాలి


జూనియర్ అసిస్టెంట్ శ్యామ్



**ఆందోల్,ఏప్రిల్04(సూర్య రేఖ)** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ దరఖాస్తులను ఎంపీడీఓ జూనియర్ అసిస్టెంట్ బోయిని శ్యామ్ ముదిరాజ్ కు దరఖాస్తు పారంలను సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం నిరుద్యోగ యువకులు ప్రసాద్,శేఖర్‌లు అందజేశారు. అలాగే జూనియర్ అసిస్టెంట్ అధికారి శ్యామ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకొని వున్న నిరుద్యోగులు,చదవని వారు కూడా ఏదైన వారికీ నచ్చిన పనిని ఎంచుకొని కులం, ఆదాయం,ఆధార్ కార్డు,రేషన్ కార్డు పాస్ ఫొటో ద్వారా ఆన్లైన్ లో అప్లికేషన్ చేసుకొని ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ అసిస్టెంట్ తెలిపారు.

# ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తాం




**ఎమ్మెల్యేగా గెలిచి 15 నెలల వ్యవధిలోనే బ్రహ్మాండమైన అభివృద్ధి సేవా కార్యక్రమాలు..**
**సన్నబియ్యం పథకం,పల్లె దవాఖానను ప్రారంభించిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**

**నిజాంపేట,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటూ ప్రజల సంక్షేమ కోసం అనునిత్యం శ్రమిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు.ఈ మేరకు నిజాంపేట మండల కేంద్రంలో శుక్రవారం జై బాపు,జై భీమ్, జైసంవిధాన్ అభియాన్ ర్యాలీ చేపట్టి. రేషన్ షాపులో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించి లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని అందించారు. అనంతరం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబడ్డ పల్లె దవఖానను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎమ్మెల్యేగా గెలిచి 15 నెలల వ్యవధిలోనే బ్రహ్మాండమైన అభివృద్ధి సేవాసంక్షేమ కార్యక్రమాలు చేసుకొని ముందుకు వెళ్తున్నామన్నారు.పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో పురుగులు పట్టిన బియ్యాన్ని ప్రజలకు అందించారన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రజలకు సన్న బియ్యాన్ని అందించాలనే కృచనిత్యంతో సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించామని,ఇంట్లో ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని అందిస్తామని తెలిపారు.గతంలో విద్యార్థులు చదువుకోవాలంటే సిద్దిపేట లేదా గజ్వేల్, వెళ్లే పరిస్థితి ఏర్పడిందని, మన పిల్లల భవిష్యత్తు కోసం రామాయంపేటలో 25 ఎకరాలలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను తెచ్చుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమం కోసం రూ.22 వేల కోట్ల రుణమాఫీ, రూ.7వేల కోట్లతో రైతు భరోసా ద్వారా రైతులకు అందించామన్నారు. మాటలలో కాదు చేతులలో చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మీ కుటుంబంలో కుటుంబసభ్యుడిగా ఒక అన్నగా తమ్ముడుగా ఉంటూ అందరికీ పని చేసి పెడతానని,మెదక్ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చెందేలా పాటుపడతామన్నారు.అలాగే మండలంలోని పలు గ్రామాలకు సంబంధించి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇన్చార్జ్ తహసిల్దార్ రమ్యశ్రీ,ఎంపీడీవో రాజిరెడ్డి, డాక్టర్ హరిప్రియ,కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి,పంజా మహేందర్, నసీరుద్దీన్, ముత్యాల సత్యనారాయణరెడ్డి,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,కొమ్మాట సత్యనారాయణ,చప్పెట నరసింహారెడ్డి,బాజా రమేష్,లింగంగౌడ్,రాజిరెడ్డి, మహేష్,లక్ష్మణ్ గౌడ్,అందే స్వామి,లస్మా గౌడ్, మోహన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,శ్రీకాంత్,కాకి రాజయ్య,సులేమాన్,బోయిని చంద్రం వినోద్, రాజు నాయక్,రమేష్ సూర్యనాయక్, దేవేందర్ నాయక్,తదితరులుపాల్గొన్నారు.




## జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సహకరించాలని పోలీసులను కోరిన రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ









-2025

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 04** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శనివారం జరగబోయే మహనీయుల జయంతిలో భాగంగా డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్ 118 వ జయంతి కార్యక్రమం కోసం పోలీసుల అనుమతిని రాజేంద్రనగర్ సర్కిల్ జై భీమ్ జై రామ్ జయంతి ఉత్సవ కమిటీ-2025 కోరారు.రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ శ్రీనివాస్,ట్రాఫిక్ ఏసీపీ బాలాజీ,రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ సిఐ కాస్ట్రో, అత్తాపూర్ సీఐ,మైలార్ దేవ్ పల్లి సీఐ, ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్,లను కలిసి డాక్టర్ బాబు జాగ్జీవన్ రామ్,డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ల జయంతి ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో జయంతి ఉత్సవాల కమిటీ అధ్యక్షుడు ఎడ్లకాడి సూర్యం, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్,కోశాధికారి మంగాలారం శ్రీనివాస్,ప్రముఖులు జయంతి కార్యక్రమానికి రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ రాజేందర్ గౌడ్‌తో కలిసి జయంతి సభ జరిగే ప్రాంతాన్ని పరిశీలించారు.అందరిని ఆహ్వానించి సభా స్థలాన్ని పరిశీలించిన వారిలో వారిలో మహనీయుల జయంతి ఉత్సవాల వ్యవస్థపాక అధ్యక్షులు పోయిల జీవన్ దాస్, ఎ మ్మార్పీఎస్ జాతీయ నాయకులు వనం నర్సింహ్ మాదిగ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ మద్దిలేటి మాదిగ,గడ్డం సామెల్,మాజీ అధ్యక్షులు గోల్కొండ రాజ్ కుమార్,పంబాల రాజు,ఎడ్లకాడి చంద్రశేఖర్,బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్, బండారి సుదర్శన్, కోడూరి రాజు,ఆదిరాల రవి కుమార్,రగడంపల్లి శ్రావణ్ తదితరులు ఆహ్వానించి సభా స్థలాని పరిశీలించిన వారిలో ఉన్నారు.

## బార్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి జీ.బందయ్యను సన్మానించిన మణికొండ బీఆర్ఎస్ అధ్యక్షులు కుంభగల్ల ధనరాజ్



**రాజేంద్రనగర్,ఏప్రిల్ 04** రంగారెడ్డి జిల్లా ఉప్పరపల్లిలో రాజేంద్రనగర్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ న్యాయ స్థానం అద్వకేట్ బార్ అసోసియేషన్‌కు జరిగిన అంతర్గత ఎన్నికలలో ముఖ్య కార్యదర్శిగా ఎన్నుకోబడిన జీ.బందయ్యకు మణికొండ భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్ శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం తమ బాధ్యతలను విధి విధానాలతో స్వీకరించిన శుభ సందర్భంలో అతనికి శుభాకాంక్షలతో పాటు సముచితంగా పుష్పగుచ్ఛం సమర్పించి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ రఫీక్,ఎర్రోళ్ల కుమార్, హరిబాబు,వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..



**నిజాంపేట,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలం నార్లపూర్ గ్రామ శివారులో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది.ఈ మేరకు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...నార్లపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ రహమాన్ (50) బైక్ పై వెళుతున్న క్రమంలో రోడ్డుపై ఉన్న వడ్ల కుప్ప ఎక్కియడంతో బైక్ పై నుండి కింద పడి తీవ్ర గాయాలయ్యాయి.108 అంబులెన్స్‌లో తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మరణించినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.ఇట్టి సంఘటనపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

## గదులు లేక ఆరు బయట కూర్చున్న విద్యార్థులు..




**నిజాంపేట,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదులు లేక పాఠశాల విద్యార్థులు ఆరు బయట కూర్చొని విద్యను అభ్యసిస్తున్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పాఠశాలకు అదనపు కోసం నిధులు మంజూరైన సదర్ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించలేదు.విద్యార్థులు ఎండ తీవ్రత వల్ల అలాగే ఈ అకాల వర్షాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పాఠశాల అదనపు గదుల కొరకై ఉన్న రేకుల షెడ్డు రూములను కూల్చివేసి ఏడాది గడుస్తున్న పట్టించుకున్న వారే కరువయ్యారు.షెడ్డు కూలగొట్టడంతో ప్రహరి గోడ లేకపోవడంతో విషపూరిత పాములు పాఠశాలలోకి వస్తున్నాయని విద్యార్థుల ఆరోపిస్తున్నారు.ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,స్పందించి పాఠశాలకు అదనపు గదులు నిర్మించేలా చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభం..




**మందమర్రి,ఏప్రిల్ 04 (సూర్యరేఖ)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ పథకాన్ని మండలంలోని పొన్నారం గ్రామంలో మండల తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ రాజేశ్వర్,లు ప్రారంభించారు. శుక్రవారం గ్రామంలోని చౌక ధరల దుకాణంలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ... పేదల సంక్షేమం కోసం ఈ పథకం ప్రారంభమైందని, నిరుపేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న నాణ్యమైన సన్నబియ్యం పథకాన్ని దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న రేషన్ కలిగిన ప్రతి ఒక్క లబ్దిదారుడు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అనంతరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్,పెంచాల రాజలింగుల ఆద్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కడారి జీవన్ కుమార్, గందే రామ్ చందర్, కొమురయ్య, ఆకుల అంజి,గ్రామ నాయకులు బీర సమ్మయ్య,నీలం ఆనంద్,గోషిక వినయ్, నీలం రవి,పెంచాల అనిల్,కుంటాల పోచయ్య,తదితరులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 5 ఏప్రిల్ 2025

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల మొదటి వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 04** కష్టపడి చదువుకొని ప్రతి ఒక్కరూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.శుక్రవారం శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డిగ్రీ కాలేజ్ మొదటి వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రాజేంద్రనగర్ నియోజకవర్గంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రాముఖ్యతను ప్రస్తావించారు.ప్రతి విద్యార్థి ఆర్థిక పరిస్థితులు ఎంతగానో ప్రభావితం చేస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో,ఉచిత విద్య అందించడం ద్వారా సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతోనే ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనతో ప్రాంతీయ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడమే కాకుండా,విద్యార్థతలను అభివృద్ధి చేయడానికి ఇది గొప్ప అవకాశం అని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయిలో విజయం సాధించేందుకు ఈ కళాశాల మరింత తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మెన్ సుష్మ మహేందర్ రెడ్డి, నార్సింగి



మార్కెట్ మాజీ చైర్మెన్ వెంకటేష్ గౌడ్,మాజీ కాన్సిలర్ మేకల వెంకటేష్, కళాశాల ప్రిన్సిపాల్ హీమ బిందు,స్టాఫ్ స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తాయి బజార్ వేలంను నిలిపివేయాలి

**ది సిటిజన్స్ కౌన్సిల్ ముఖ్య కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్,ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు,ల డిమాండ్**

**మణికొండ,ఏప్రిల్ 04** భారత పార్లమెంట్ చట్టం – 2014 ప్రకారం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో తాయి బజార్ వేలంను నిలిపివేసి అక్రమ వసూళు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని ది సిటిజన్స్ కౌన్సిల్ ముఖ్య కార్యదర్శి షేక్ ఆరీఫ్ మొహమ్మద్,ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావులు డిమాండ్ చేశారు.ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.. చిరు వీధి వ్యాపారుల రక్షణార్థం,వారి జీవనోపాధి సరళంగా సాగడానికి అనుకూలంగా భారత పార్లమెంట్ యాక్ట్ 2014ను అమలు పర్చడం జరిగిందన్నారు.ఆ చట్టానికి పూర్తి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా 2020 సంవత్సరంలో జూన్ నెల 10 వ తేదీన గవర్నమెంట్ ఆర్డర్ 89 విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు.మణికొండ మున్సిపాలిటీ వారు



తలపెట్టిన తాయి బజార్ వసూళ్లు చట్ట విరుద్ధమని,వీధి వ్యాపారుల రక్షణ పేరుతో వారిని భక్షిస్తున్నారని మండిపడ్డారు. కావున మణికొండ మున్సిపాలిటీ యాక్షన్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఉపేందర్నాథ్ రెడ్డి, కోశాధికారి దిలీప్ కక్కడ్, కమిటీ సభ్యులు బొడ్డు శ్రీధర్,సుమనళిని తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యుల బాధ్యతల స్వీకరణ





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 04** రాజేంద్రనగర్ కోర్టులో పనిచేస్తున్నన్యాయవాధుల సంక్షేమం,హక్కుల సాధన కోసం తమ వంతు కృషి చేస్తామని బార్ అసోసియేషన్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాసో జు యాదగిరి,జి.బందయ్య,లు తెలిపారు. రాజేం ద్రనగర్ బార్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులుగా ఎన్నికైనవారు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించినవారిలో రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులుగా మామిడి మదుసూదన్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి కె.జ్ఞానేశ్వర చారి, కోశాధికారి వి.లక్ష్మయ్య, మహిళ కార్యధర్శి ఆర్.అనిత, స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యదర్శి కిరణకుమార్, లైబ్రేరియన్ అమృత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఎస్.బాగేందర్ సింగ్, తమ్మళి యశ్వంత్, డి.రాజు, ఆర్.రమేశ్, మహేంధర్ రెడ్డి,లు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున పాటిల్ జన్మదిన వేడుకలు



**ఆందోల్,ఏప్రిల్14(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగితం గ్రామానికి చెందిన నిరుపేదల పెన్నిది పేద ప్రజల ఆశ కిరణం రాయికోడు మండలం తాజా మాజీ జెడ్పిటిసి మల్లికార్జున్ పాటిల్ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా జంబికె గ్రామ మాజీ సర్పంచ్ నవీన్ ముదిరాజ్ కేక్ కట్ చేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఆ దేవుడు ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా సుఖసంతోషాలతో చూడాలని ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు రావాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో రాయికోడు మండలం మైనార్టీ యువ నాయకులు మక్సూద్ మియా,ముక్తార్,నాగ్వర్ ప్రవీణ్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం




**ఆందోల్,ఏప్రిల్04(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పంపాడ్ గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజానర్సింహా ఆదేశాల మేరకు పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను రాయికోడ్ మండలం యన్ యస్ యుఐ ఉపాధ్యక్షులు యండి అతీక్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చమ్మభాయ్, కాంగ్రెస్ పెద్దలు అప్పారావు సిరాజ్,రహీమ్,రాంపటేల్, మొహమ్మద్, ఖలీల్ షా రామన్న,ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లు ఆమోదం..చారిత్రాత్మక మలుపు

**బిజెపి సీనియర్ నాయకులు కేశవరం ఆంజనేయులు**



**మల్లాపూర్,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** వివాదాస్పద వక్ఫ్ (సవరణ) బిల్లు-2025 ఎట్టకేలకు ఆమోదం పొందడం పట్ల బిజెపి సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు.ఇదో చరిత్రాత్మక మలుపు అని అన్నారు.కొన్ని దశాబ్దాలుగా వక్స్ వ్యవస్థలో పారదర్శకత,జవాబుదారీతనం లోపించిందని పేర్కొన్న ఆయన తాజా బిల్లుతో ఇన్నాళ్లూ అట్టడుగున ఉండిపోయిన వర్గాలకు మేలు చేకూరుతుందని వ్యాఖ్యానించారు.వారి గళం వినిపించే అవకాశం దక్కుతుందని కేశవరం ఆంజనేయులు పేర్కొన్నారు.సామాజిక-ఆర్థిక న్యాయం,పారదర్శకత,సమ్మిళిత వృద్ధి కోసం మన సమష్టి అన్వేషణలో ఓ కీలక ఘట్టం. ఇలాంటి చట్టాల బలోపేతం కోసం సహకరించిన కమిటీ సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

# బొడ్డు రవి వర్ధంతి సందర్భంగా పేద కుటుంబానికి చేయూత

**మందమర్రి,ఏప్రిల్04(సూర్య రేఖ)** మందమర్రి మండలంలోని క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి ఏరియా ఆసుపత్రి సమీపంలో దయనీయ పరిస్థితులలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి వాల్మీకి(బొడ్డు) రవి వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ప్రజాసేవ సొసైటీ సభ్యులు నిత్యవసర సరుకులు అందించి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ సంస్థ పట్టణ అధ్యక్షులు నందిపాట రాజకుమార్ మాట్లాడుతూ..పట్టణానికి చెందిన దివంగత పాత్రికేయులు బొడ్డు రవి వాల్మీకి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన కుటుంబ సభ్యులు నిరుపేద కుటుంబానికి అండగా ఉండాలని బావించి అట్కపురం రాజాం రాజేశ్వరి దంపతులకు నిత్యావసర సరుకులు అందించేందుకు ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి అండగా నిలిచారని అన్నారు. ప్రజలు,దాతలు తమ పెళ్లి రోజులు,పుట్టిన రోజుల సందర్భంగా అభాగ్యులకు సేవ చేసేందుకు ముందుకు రావాలని కోరారు.దాతలు ముందుకు



వచ్చి తమ సంస్థను సంప్రదిస్తే మీ వంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.ఆపదలో ఉన్నవారికి అండగా నిలిచిన కుటుంబ సభ్యులను ఆదర్శంగా తీసుకొని నిరుపేదలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు జావిద్ పాషా, ఖాజా భాయ్,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ నూతన చట్టాలపై పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు అతిథి ఉపన్యాసం





- హాజరైన బెల్లంపల్లి సివిల్ కోర్టు లీగల్ హెడ్ చేను రవికుమార్
- అతిథి ఉపన్యాసం నిర్వహించిన కూనురాజుల సమ్మక్క

**బెల్లంపల్లి,ఏప్రిల్04(సూర్య రేఖ)** బెల్లంపల్లిలోని ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కళాశాల పొలిటికల్ సైన్స్ విద్యార్థులకు శుక్రవారం భారత రాజ్యాంగ నూతన చట్టాలపై స్థానిక సివిల్ కోర్టు లీగల్ హెడ్ చేను రవికుమార్ చే అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు. కళాశాల పొలిటికల్ సైన్స్ విభాగం అధ్యాపకురాలు కే సమ్మక్క ఆధ్వర్యంలో ఈ గెస్ట్ లెక్చర్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా లీగల్ ఎడ్ చేను రవికుమార్ మాట్లాడుతూ..ప్రపంచీకరణ నేపథ్యం లో భారతదేశంలో మారిన నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థుల సందేహాలకు సమాధానాలు ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు నూతన చట్టాల గురించి అడిగిన పలు ప్రశ్నలకు లీగల్ హెడ్ సమాధానాలు ఇచ్చారు. బెల్లంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ నూతన ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన చేను రవికుమార్ ను కళాశాల విద్యార్థిని,విద్యార్థులు అధ్యాపకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపల్ మేడ తిరుపతి, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ బొంకూరి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు, విశిష్ట అతిథి ప్రముఖ సీనియర్ న్యాయవాది బెల్లంపల్లి బార్ సోసియేషన్ జనరల్ సెక్రెటరీ చేను రవికుమార్ పాల్గొన్నారు.

# చేగుంటలో వాటర్ ప్లాంట్ వేలం రూ.3.8 లక్షలకు పలికిన ధర


**చేగుంట,ఏప్రిల్04(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం మేజర్ గ్రామ పంచాయతీ చేగుంట అధీనంలో ఉన్న వాటర్ ప్లాంట్ వేలం గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ వేలంలో పట్టణానికి చెందిన 8 మంది వేలంలో పాల్గొన్నారు. అందులో పట్టణానికి చెందిన మురారి కుమార్ రూ.3.8 లక్షలకు దక్కించ్చుకున్నారు.గత ఏడాది రూ.1.20 లక్షలకు పోయిందన్నారు.ఈ సారి రూ.2.60 లక్షలు ఎక్కువ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.వేలం దక్కించుకున్న మురారి కుమార్ ను పంచాయతీ నరేష్ అగ్రిమెంట్ పత్రాన్ని అందజేశారు.వాటర్ ప్లాంట్ వేలంలో ఇన్ని రూపాయలు రావడం పట్ల ఇంత లాభం ఉందా అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు.అనుమతులు లేని వాటర్ ప్లాంట్ పైన చర్యలు తీసుకోవాలని పట్టణ కేంద్రంలో ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేకుండా 15 వాటర్ ప్లాంట్లు ఉన్నాయని, అవి వారు ప్రజలకు 20లీటర్ నీళ్ల బాటిల్ ను రూ.15 నుంచి రూ.20 రూపాయలు అమ్ముతున్నారన్నారు.వారు నీటిలో తీయదనం కోసం కెమికల్ కలిపి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని,ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటి పైన తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో చేగుంట గ్రామ పంచాయతీ సెక్రెటరీ నరేష్,సిబ్బంది,లింగం,సత్యనారాయణ, శ్రీనివాస్, స్వామి,వాటర్ ప్లాంట్ దాత అడ్వాకేట్ పూల ప్రకాష్ తదితరులు వేలంలో పాల్గొనడానికి వచ్చిన ప్రజలు అందరూ పాల్గొన్నారు.



## సుప్రీంతీర్పు రేవంత్ సర్కారుకు చెంపపెట్టు

మండల సోషల్ మీడియా కన్వీనర్ ఊరడి యాదగిరి యాదవ్

**చేగుంట,ఏప్రిల్04(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం హెచ్ సీయూ భూముల్లో చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం ఆహ్వానించ దగ్గ పరిణామమని,దుందుడుకు చర్యలకు పాల్పడుతున్న రేవంత్ సర్కారుకు చెంపపెట్టులాంటిదని మండల సోషల్ మీడియా కన్వీనర్ ఊరడి యాదగిరి యాదవ్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడటంలో ప్రభుత్వం వైఫల్యం చెందినప్పుడు న్యాయస్థానం మార్గదర్శకంగా ఉండటం శుభ పరిణామమని, రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగానికి, చట్టానికి అతీతంగా పనిచేస్తుందని,ఇప్పటికైనా ప్రభుత్వం తమ మొండి వైఖరి వీడి,అక్కడ జీవ వైవిధ్యం కాపాడాలని అన్నారు.హెచ్ సీయూ భూములు కాపాడుకునేందుకు ఎంతగానో పోరాటం చేసిన విద్యార్థులకు,అధ్యాపకులకు,పర్యావరణ పరిరక్షణ సంఘాలకు,తెలంగాణ సమాజానికి ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.



## కృష్ణవేణీ హై స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే



**పెద్దపల్లి,ఏప్రిల్04(సూర్యరేఖ)** మంథని పట్టణంలో కృష్ణవేణి హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే సాంస్కృతిక క్రీడా కార్యక్రమాన్ని శుక్రవారం కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కృష్ణవేణి హై స్కూల్ యాజమాన్యం వారు మాట్లాడుతూ..మంథనిలో గతపది హేను సంవత్సరాలుగా తల్లిదండ్రుల ఆశలకు,విద్యార్థి స్థాయి ఏదైనా ఫలితమే మా లక్ష్యంగా మీ ఆశీస్సులతో ముందుకు సాగుతూ, మరెన్నో అద్భుత విజయాలను సాధిస్తామనివారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయు లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన రామగుండం ఎమ్మెల్యే

రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్



**రామగుండం,ఏప్రిల్04(సూర్య రేఖ)** రామగుండం మండలం బసంత్ నగర్ గ్రామంలో ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ గొప్ప సంక్షేమ పథకం ద్వారా గ్రామ ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ..“ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం పేదలకు అండగా నిలబడటం,నిత్యవసర వస్తువుల్లో ముఖ్యమైన బియ్యాన్ని ఉచితంగా అందించడం ద్వారా ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతగా ప్రజల సంక్షేమం కోసం పని చేస్తోందన్నారు. రామగుండం నియోజకవర్గంలో ప్రతి అర్హుడికి ఈ పథకం ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటున్నాని అన్నారు.అనంతరం ఆయన స్థానిక ప్రజలతో ముఖాముఖి చర్చలు జరిపి వారి సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిషేధిత గ్లైసిల్,గ్లైఫోసెట్ వినియోగం వలన కలుగు నష్టాలపై అవగాహన





**మందమర్రి,ఏప్రిల్04(సూర్య రేఖ)** నిషేధిత గ్లైసిల్ గ్లైఫోసెట్ వినియోగం వలన కలుగు నష్టాలపై మండల వ్యవసాయ శాఖ,రెవెన్యూ శాఖ,పోలీసు శాఖల ఆధ్వర్యంలో మండలంలోని సారంగపల్లి గ్రామంలో శుక్రవారం ర్యాలీ చేపట్టి రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్లైఫోసెట్ జీవ వైవిధ్యానికి తీవ్ర హానీ కలిగించే రసాయనం అని,మానవ జీవితాలను క్యాన్సర్ మహమ్మారి పాలు చేసే కాలకూట విషమని స్పష్టం చేశారు. ఇది కలుపును చంపే విష రసాయనం అని,దీన్ని చల్లితే కలుపుతో పాటు నేలపై ఉన్న అన్ని రకాల మొక్కలు చనిపోతాయని, కలుపు తీయాలంటే కూలీలకు ఖర్చు అధికమవుతోందని గ్లైఫోసిట్ మందులు చల్లుతున్నారని,కానీ ఆరోగ్యం చెడిపోతే చికిత్సకు ఇంకా భారీ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని ఇది రైతు గ్రహించాలని సూచించారు. నిషేధిత గ్లైసిల్, గ్లైపోసిట్ లాంటివి కొనుగోలు చేయవద్దని, ప్రభుత్వ అధికృత డీలర్ల నుండి నాణ్యమైన గడ్డి మందు,పత్తి విత్తనాలను కొనుగోలు చేసి పత్తి సాగుచేసి అధిక దిగుబడి సాధించాలని అన్నారు. గడ్డి మందులు పిచికారి మూలంగా భూమి లోపల గ్లైపోసిట్ విషాన్ని నింపుతున్నామని తద్వారా భూగర్భ జలాలు విషతుల్యం అవుతున్నాయని అన్నారు. ఈ కలుపు మందును బీజీ-3 పత్తికి వేస్తే పక్కనున్న ఇతర పంటల పైన ప్రభావం చూపుతుందని,అవి విషపూరితమవుతాయని,అవి తిన్న ప్రజలు అనారోగ్యానికి గురవుతారని జీవన వైవిధ్యానికి తీవ్ర ముప్పు కలుగుతుందని అన్నారు. నకిలీ విత్తనాలను విక్రయిస్తే పీడీ యాక్ట్ ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కిరణ్మయి, ఎంపీడీవో రాజేశ్వర్, పట్టణ ఎస్సై రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారులు ముత్యం తిరుపతి కనకరాజు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం



**గోదావరిఖని,ఏప్రిల్04(సూర్యరేఖ)** గోదావరిఖనిలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం చాలా ఘనంగా జరిగింది. ఏజిఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్,జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ..శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు పదవ తరగతి పూర్తి చేసుకోవడం తమకు చాలా ఆనందంగా ఉందని వ్యక్తపరిచారు. దాంతోపాటు విద్యార్థులు తదుపరి ఉన్నత విద్యలో రాణించి ఘనమైన విజయాలను సాధించవలసిందిగా కొనియాడారు. అనంతరం విద్యార్థులు తమ హావభావాలను సంతోషంగా,భావోద్వేగంతో వ్యక్తపరిచారు. ఉపాధ్యాయులు కూడా తమ తమ సాంస్కృతిక కార్యక్రమాలతో,ఉపన్యాసాలతో,నృత్య ప్రదర్శనలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం అరవింద్ రెడ్డి,కోఆర్డినేటర్ నాగరాజు,జయశ్రీ,రోజా రాణి,పాఠశాల డీన్ శ్యాంసుందర్,సి బ్యాచ్ ఇంచార్జ్ కిరణ్, సతీష్,ఇన్చార్జులు స్రవంతి,తస్లీమ్,వీరితోపాటు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన తాజా మాజీ సర్పంచ్

రామగిరి లావణ్య



**పెద్దపల్లి,ఏప్రిల్04(సూర్యరేఖ)** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో ఏఐసీసీ,టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ము స్త్యాల గ్రామములో వీధుల్లో తిరుగుతూ -జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ యొక్క సందేశం ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సుందిళ్ళ కృష్ణ,గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల యాదగిరి,విజేందర్,కాంగ్రెస్ నాయకులు విజేందర్ రెడ్డి,పోతరాజు,రామగిరి నాగరాజు,పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి సుందిల్ల సురేష్ మాజీ వార్డ్ మెంబెర్ రక్షిత్,సుందిల్ల రాము,రామగిరి రాజనర్సు,కంది శ్రీనివాస్,పిట్టల మల్లేష్,రికుంట్ల పుల్లయ్య,పోతం నవీన్,గోషిక రవి,కన్నం సంపత్,శ్యామ్ సుందర్,ఆత్మకూరి తిరుపతి,సదానందం సుందిల్ల రాజు,విజయ్,చిట్యాల ప్రవీణ్,మొగిలి పాల్గొన్నారు.

## అంజన్న నేను చూడని కనులు ఎందుకు..

అంజన్ననీ పాట స్మరించని గొంతు ఎందుకు..





**మందమర్రి,ఏప్రిల్ 04(సూర్యరేఖ)** అంజన్న నేను చూడని కనులు ఎందుకు.. అంజన్నని పాట స్మరించని గొంతు ఎందుకు..అనే పాటలపై హనుమాన్ దీక్షా స్వాములు శోభాయాత్రలో భక్తి భావంతో చేసిన నృత్యాలు ఆధ్యాంతం ఆకట్టుకున్నాయి. శ్రీ సీతారామ కళ్యాణాన్ని పురస్కరించుకని మందమర్రి పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి అట్టహాసంగా శోభాయాత్ర నిర్వహించారు. అంతకు ముందు పూజారులు కృష్ణకాంతాచార్యులు,శ్రీకాంతాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలు ప్రత్యేక వాహనంపై ఉంచి సింగరేణి కార్మికవాడలలోని ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర సాగింది. భక్తిపాటలపై హనుమాన్ దీక్ష స్వాములు నృత్యాలు చేస్తూ స్థానిక ఆలయం నుంచి మార్కెట్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాలధారణ స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**పెద్దపల్లి,ఏప్రిల్04(సూర్యరేఖ)** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అల్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మారం మండలం కాట్నపెల్లి మేడారం రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ. అర్హులైన ప్రతి పేదవారికి రేషన్ కార్డు అందించడంతో పాటు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస్ పథకం ఏప్రిల్ 14 వరకు దరఖాస్తుల పొడిగింపు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి,04(సూర్యరేఖ)** రాజీవ్ యువ వికాస్ పథకం కింద దరఖాస్తు చేసుకునేందుకు ఏప్రిల్ 14 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వ నిర్ణయం తీసుకుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆఫ్లైన్లో,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఆయా కార్యాలయాల్లో ప్రజా పాలన కౌంటర్లో దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయని ఆసక్తిగల యువకులు నిర్ణీత గడువులో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## తెలుగుదేశం ముఖ్య నాయకుల సమావేశం



**బెల్లంపల్లి,ఏప్రిల్04(సూర్య రేఖ)** హైదరాబాద్ లో టిడిపి,టిఎన్ టియుసి నాయకుల ముఖ్య సమావేశాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణ కోసం అనేక రకాలుగా చర్చించుకొని భవిష్యత్ కార్యాచరణకను రూపొందించుకోవాలని,టిడిపి ముఖ్య నాయకులు తెలిపారు. టిడిపి తెలంగాణలో చేసిన,అభివృద్ధి,సింగరేణి కార్మికులకు,ఒక్క రూపాయి లేకుండా ఉచితంగా పరుగు పందెం ద్వారా మొట్టమొదటిసారిగా ఉద్యోగం కల్పించిన ఘనత టిడిపి పార్టీదని,అన్ని వర్గాలకు న్యాయం జరిగిందని,టిడిపి నాయకులు తెలిపారు. టిడిపి పార్టీకి కార్యకర్తలు నాయకులు సేవకులే కాని ఓనర్లు కాదని,ప్రజాసేవ కోసం నాయకుల నుండి కార్యకర్తలు దాకా ప్రజలకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ఏకైక పార్టీ టిడిపి పార్టీ అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి,టిఎన్టియుసి ముఖ్య నాయకులు,బెల్లంపల్లి టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి మణిరాంసింగ్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ మద్యంపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి స్పందన అనైతిక కార్యకలాపాలపై కఠిన చర్యలు

**నల్గొండ :** ఇల్లీగల్ దందాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. నియోజకవర్గంలోని నకిలీ మద్యంపై స్పందించారు ఎమ్మెల్యే కోమటిరెడ్డి, విషయం తన దృష్టికి రాగానే సంబంధిత జిల్లా అధికారులతో మాట్లాడానని తెలిపారు. ఇల్లీగల్ దందాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. నల్గొండ జిల్లా చండూర్ మున్సిపాలిటీ లో సన్న బియ్యం పంపిణి కార్యాక్రమాన్ని ప్రారంభించి మహిళలకు సన్న బియ్యం చేతిలో పోసి బియ్యం నాణ్యతను చూపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అనడానికి రుజువే నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ అన్నారు. దేశంలోనే సన్న బియ్యం పంపిణీ తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందని ఈ ప్రతిష్టాత్మక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలుగతంలో దొడ్డు బియ్యం ఇచ్చేవారు తినడానికి కొంత ఇబ్బందిగా ఉండేదని,ఆ ఇబ్బందిని గుర్తించి ఇప్పుడు ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందన్నారు..రాబోయే కాలంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తామన్నారు..బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రజా ప్రభుత్వం రేషన్ కార్డులు ఇస్తుందన్నారు. సన్న బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు కూడా అందిస్తాంమన్నారు. నియోజకవర్గం లో ఇల్లీగల్ బెల్ట్ షాపుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామని, నకిలీ మద్యం తయారీ విషయంలో ఎంతటి వారినైనా వదిలి పెట్టేది లేదన్నారు.

## కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ని కలిసిన ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల :** కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి శ్రీనివాస్ ఐఏఎస్ ని శుక్రవారం న్యూఢిల్లీ లోని ఆయన కార్యాలయంలో నిజామాబాద్ ఎంపీ. ధర్మపురి అరవింద్ తో కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ అభివృద్ధి పనులపై చర్చించారు. జగిత్యాల పట్టణం జిల్లాగా ఏర్పడ్డ తర్వాత జిల్లా కేంద్రం త్వరతగతిన నలువైపులా అభివృద్ధి చెందుతూ విస్తరిస్తుందని జగిత్యాల పట్టణానికి భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ అత్యంత ఆవశ్యకంగా ఉందని,మురుగునీటి శుద్ధి ప్లాంటు అవసరం కూడా ఉందని 400 కోట్ల అంచనా తో డిపిఆర్(డీపీఆర్) తయారు చేయడం జరిగిందని వివరించారు. యూఐడీఎఫ్ పథకం కింద అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఎస్టిపి సీవరేజ్ ప్లాంటు కు నిధులు మంజూరు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు పంపడం జరిగిందని నిధులు మంజూరుకు వినతి పత్రాన్ని అందజేశారు.

# మోక్షజ్ఞ తొలి సినిమా కోసం రంగంలోకి మరో డైరెక్టర్ ఇప్పటికైన మోక్షం వచ్చినట్టేనా?



నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం నందమూరి అభిమానులు కళ్లల్లో ఒత్తులు వేసుకొని మరీ ఎదురు చూస్తున్నారు. ప్రశాంత్ వర్మ డైరెక్షన్ లో మోక్షజ్ఞ సినిమాను అనౌన్స్ చేసిన ఈ సినిమా షూటింగ్ పలు కారణాల వలన ఆగిపోయిందని తెలుస్తుంది. కారణాలు అయితే ఇప్పటి వరకు బయటకు రాలేదు. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వార్తల ప్రకారం ప్రశాంత్ వర్మ ఈ ప్రాజెక్ట్ నుంచి ఔట్ అయ్యాడని, అందుకే సినిమా ఆగిపోయిందని టాక్ గట్టిగా వినిపించింది. కాని ఇంత వరకూ అఫీషియల్ గా మాత్రం ఏ విషయం బయటకు రాలేదు. మోక్షజ్ఞ కోసం డైరెక్టర్ వెంకీ అట్లూరి ఓ మంచి కథను రెడీ చేశారని తెలుస్తోంది. ఈ కథ బాలయ్య కూడా విన్నారని ..దాంతో వెంకీతో మోక్షజ్ఞ సినిమా ఫిక్స్ అయినట్టు సమాచారం. మరోవైపు బాలయ్య సూపర్ హిట్ మూవీ ఆదిత్య 369 సీక్వెల్ తో మోక్షజ్ఞ.. హీరోగా ఎంట్రీ ఇస్తారని అప్పట్లో ప్రచారం జరిగింది. తాజాగా ఆ విషయంపై ఆదిత్య 369 డైరెక్టర్ సింగీతం శ్రీనివాసరావు స్పందించారు. తమ మూవీ సీక్వెల్ కోసం అంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని మాకు తెలుసు. అందుకే స్క్రిప్ట్ కూడా సిద్ధం చేశాం. ఆదిత్య 369 సీక్వెల్ తో బాలయ్య.. మోక్షును ఇండస్ట్రీకి పరిచయం చేయాలని అనుకుంటున్నారు. ఎప్పటికైనా సీక్వెల్ చేయాలని మాత్రం బాలయ్య మనసులో ఉంది. అంటే సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో ఆదిత్య 369 సీక్వెల్ ఉంటుందని అర్ధమవుతుంది. అయితే వెంకీ అట్లూరి మోక్షజ్ఞ కోసం ప్రత్యేకంగా ఒక స్టోరీ సిద్ధం చేసినట్లు సమాచారం. బాలకృష్ణ కూడా ఈ సినిమా స్టోరీ వినాలనుకుంటున్నారని, కథ నచ్చితే వెంటనే సినిమా షూటింగ్ పనులు ప్రారంభం అవుతాయని తెలుస్తుంది. ఈ సినిమాలో మోక్షజ్ఞ లవర్ బాయ్ పాత్రలో కనిపించబోతున్నారని సమాచారం. ఇలా మోక్షజ్ఞ సినిమాకు సంబంధించి తరచూ ఏదో ఒక వార్త వస్తున్నప్పటికీ ఆయన ఏ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తారనేది సస్పెన్స్‌గా మారింది.




## ఓటీటీలో తమిళ హిట్ సినిమా.. తెలుగులో స్ట్రీమింగ్

కోలీవుడ్‌లో తెరకెక్కిన 'పెరుసు' సినిమా ఎవరూ ఊహించని విధంగా విజయం సాధించింది. ఇప్పుడు ఈచిత్రం ఓటీటీలో విడుదల కానున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇందులో నటుడు వైభవ్‌తో పాటు సోషల్‌మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ నిహారిక కీలక పాత్రలలో మెప్పించారు. ఆపై సునీల్ రెడ్డి, బాల శరవణన్, రెడిన్ కింగ్స్‌లీ, చాందిని తమిళరసన్ నటించారు. 'టాంటిగో' (శ్రీలంక చిత్రం) ఆధారంగా 'పెరుసు' మూవీని దర్శకుడు ఇళంగో రామ్ తెరకెక్కించారు. స్టోన్ బెంచ్ ఫిల్మ్స్, బవేజా స్టూడియోస్, ఎంబర్ లైట్ స్టూడియో సంయుక్తంగా నిర్మించాయి. మార్చి 14న కోలీవుడ్‌లో మాత్రమే విడుదలైన పెరుసు చిత్రం మంచి విజయాన్ని దక్కించుకోవడమే కాకుండా విమర్శకుల నుంచి కూడా ప్రశంసలు అందుకుంది. కథ తెగనచ్చేసిందంటూ నెటిజన్లు పోస్ట్‌లు పెట్టారు. థియేటర్ రన్ పూర్తి చేసుకున్న పెరుసు ఏప్రిల్ 11న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్‌కు రానుంది. తమిళ్, తెలుగు, కన్నడ,మలయాళంలో విడుదల చేస్తున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

## జి.డి. నాయుడు బయోపిక్‌లో శివానీ రాజశేఖర్

ఆర్. మాధవన్ హీరోగా నటిస్తున్న కొత్త సినిమాకు 'జి.డి.ఎన్' అనే టైటిల్‌ను ఇప్పటికే ఖరారు చేశారు. భారత ప్రముఖ ఇంజనీరు జి.డి. నాయుడు జీవితం ఆధారంగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఇందులో రాజశేఖర్, జీవితల కుమార్తె కూడా నటిస్తున్నారు. 'ఎడిసన్ ఆఫ్ ఇండియా, మిరాకిల్ మేన్, వెల్త్ క్రియేటర్ ఆఫ్ కోయంబత్తూరు' వంటి పేర్లను గడించిన గోపాల స్వామి దొరైస్వామి నాయుడు షార్ట్‌గా జి. డి. నాయుడు అని కూడా అంటారు. ఇప్పుడు ఆయన జీవితం ఆధారంగా 'జి.డి.ఎన్' మూవీ తెరకెక్కుతోంది. ఈ బయోపిక్‌కు కృష్ణకుమార్ రామకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ లోగోను మేకర్స్ ఇప్పటికే రిలీజ్ చేశారు. ప్రియమణి, జయరాం, యోగిబాబు ఇతర ప్రధాన పాత్రల్లో నటించనున్నట్లుగా మేకర్స్ వెల్లడించారు. జీడీ నాయుడు బయోపిక్‌లో టాలీవుడ్ హీరోయిన్ శివానీ రాజశేఖర్ కూడా నటించనుంది. ఇందులో మాధవన్‌తో పాటుగా బిగ్ స్క్రీన్‌పై ఆమె కనిపించనున్నారు. త్వరలో ఈ మూవీ సెట్స్ మీదకు వెళ్తుండటంతో ఏర్పాట్లు స్పీడ్‌గా చేస్తున్నారు. కోయంబత్తూరుకు చెందిన జి.డి నాయుడు కేవలం మూడో తరగతి వరకు మాత్రమే చదువుకున్నారు. కానీ, ఆటోమొబైల్, అగ్రికల్చర్, టెక్స్‌టైల్, ఫొటోగ్రఫీ వంటి సెక్టార్స్‌లో కొన్ని పరికరాల ఆవిష్కరణలు చేశారు. ముఖ్యంగా ఎలక్ట్రికల్ ఫీల్డ్‌లో విప్లవం సృష్టించారని చెప్పవచ్చు. భారతదేశంలో మొట్టమొదటి ఎలక్ట్రిక్ మోటార్‌ను రూపొందించింది ఆయనే కావడం విశేషం. అందుకే ఆయన్ను ఎడిసన్ ఆఫ్ ఇండియాగా పిలుస్తారు. 1893లో జన్మించిన ఆయన 1974లో మరణించారు. ఈ మధ్యకాలంలో మాధవన్ నటిస్తున్న రెండో బయోపిక్ ఇది. ఇస్రో మాజీ శాస్త్రవేత్త నంబి నారాయణన్ జీవితం ఆధారంగా 'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' సినిమా (2022)లో నటించడంతో పాటు డైరెక్షన్ కూడా చేసి మెప్పించారు మాధవన్. ఈ సినిమాకు జాతీయ అవార్డు వచ్చింది. ఇప్పుడు మళ్లీ మరో బయోపిక్‌లో మాధవన్ నటిస్తుండటం విశేషం. మరి... వెండితెరపై మిరాకిల్ మేన్‌గా మాధవన్ ఏ స్థాయిలో ప్రేక్షకులను మెప్పిస్తారో చూడాలి.






## '14 రోజులు గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో' చిక్కుకుపోతే..

### ఓటీటీలోకి వచ్చేసిన మూవీ.!

తెలుగు యువ నటులు అంకిత్ కొయ్య, శ్రియా కొంతం జంటగా రూపొందిన రొమాంటిక్ లవ్‌స్టోరీ '14డేస్ గర్ల్‌ఫ్రెండ్ ఇంట్లో'. ఈ సినిమాకు శ్రీహర్ష దర్శకత్వం వహించగా.. సత్య నిర్మించాడు. మార్చి 07న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మిక్స్‌డ్ టాక్‌తో నడిచింది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ ప్రస్తుతం ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. హర్ష (అంకిత్ కొయ్య) ఎప్పుడు ఫిల్మ్ మేకర్ అవ్వాలని కలలు కంటూ ఉంటాడు. అయితే ఈ క్రమంలోనే హర్షకి ఒక డేటింగ్ యాప్‌లో ఆహాన (శ్రియ కొంతం) అనే అమ్మాయి పరిచయం అవుతుంది. ఇద్దరి స్నేహం కాస్తా ప్రేమగా మారుతుంది. ఆహాన తల్లిదండ్రులు ఒక రోజు పెళ్లికి వెళ్లడంతో ఇంట్లో ఎవరు లేరని హర్షను తన ఇంటికి రమ్మని ఆహ్వానిస్తుంది. అలా తన గర్ల్‌ఫ్రెండ్‌ను కలవడానికి వెళ్లిన హర్షకు అదే ఇంట్లో 14 రోజులు ఉండాల్సి వస్తుంది. ఆహాన తల్లిదండ్రులకు, తాతకు తెలియకుండా హర్ష ఆ ఇంట్లో అన్ని రోజులు ఎలా గడిపాడు? హర్షను దాచడంలో ఆహాన ఎలాంటి కష్టాలు పడింది? పెళ్లికి వెళ్లిన ఆమె తల్లిదండ్రులు ఎందుకు అనుకోకుండా త్వరగా తిరిగి వచ్చారు? ఆహానకు ఎదురైన మరో సమస్య ఏమిటి? ఆ సమస్య నుంచి ఆహాన, హర్ష ఎలా తప్పించుకున్నారు అనే ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకోవాలంటే ఈ సినిమాను తప్పక చూడాలి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,